FOR ADS.....
ఆకాంక్ష
CONTACT : 8333818121

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ... అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :165 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ బుధవారం- 04 - ఫిబ్రవరి - 2026

## వాణిజ్య ఒప్పందానికి ఓకే



భారత్‌పై సుంకాల్ని 18 శాతానికి తగ్గిస్తున్నాం

ప్రధానితో ఫోన్ చర్చల అనంతరం ట్రంప్ ప్రకటన

25 శాతం అదనపు సుంకాలూ ఉండబోవన్న శ్వేతసౌధం

ట్రంప్‌నకు 140 కోట్ల మంది తరఫున కృతజ్ఞతలు.. సుంకాల తగ్గింపుపై మోదీ

దిల్లీ: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికాపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి మిగతా..2లో

## 4 నెలలుగా నిలిచిన ఒప్పందం.. అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..!



ఢిల్లీ: వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని అమ్మేశారని విమర్శించారు. "దాదాపు నాలుగు నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందం సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా ఎందుకు ఖరారైందో మనం అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ప్రధానిపై తీవ్ర ఒత్తిడి ఉంది. అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణం. వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు. రైతుల కష్టాన్ని, మొత్తం దేశాన్నే అమ్మేశారు" అని రాహుల్ విమర్శలు చేశారు.

విమర్శలు ఎదురైనా.. మా సహనమే గెలిపించింది : ప్రధాని మోదీ

అంతకుముందు భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ ఆరోపించారు. మిగతా..2లో

## సంగారెడ్డిలో ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు




- సంగారెడ్డి, సదాశివపేటలలో రెబల్స్ బెడద
- పార్టీ నిర్ణయాన్ని కాదని బరిలో నిలిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్ : తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలకు కూడా

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

- వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి
- ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి




హైదరాబాద్: హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026-27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం

## మేడారం జాతర విజయవంతం

- మేడారం జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ప్రశంసించారని మంత్రి సీతక్క తెలిపారు.
- క్లాస్, మాస్‌తోపాటు ఉన్నతస్థాయి వర్గాల వారూ ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు.




హైదరాబాద్, ఫిబ్రవరి 03: ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంతమైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం

### రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదు




- అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందానికి అంగీకరించిన ఇరు దేశాలు
- దీర్ఘకాలిక వైఖరికి భారత్ కట్టుబడి ఉంటుందని చెప్పిన ప్రభుత్వ వర్గాలు

ఢిల్లి : అమెరికాతో కుదిరిన అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో భారత రైతుల ప్రయోజనాలకు ఎలాంటి ముప్పు లేదని, వారి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తేల్చిచెప్పాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి అత్యంత సున్నితమైన రంగాలను విదేశీ ప్రభావం నుంచి కాపాడేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశాయి. అదే సమయంలో దేశ ఇంధన అవసరాల కోసం

## ప్రధాని మోదీకి ప్రముఖుల అభినందనలు

అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మైలురాయి

- భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నట్లు ట్రంప్ వెల్లడి
- అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందన్న ట్రంప్



ఢిల్లి : భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ సహా పలువురు స్పందించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మిగతా..2లో

## ప్రధాని మోదీ వణికిపోయి దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు
- ప్రజల కష్టార్జితాన్ని మోదీ అమెరికాకు దోచిపెట్టారన్న రాహుల్




ఢిల్లి : అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్‌సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు. భారత జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని దుయ్యబట్టారు. లోక్ సభ నుంచి బయటకు వచ్చిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 4 నెలలుగా ఆగిపోయిన ఒప్పందం సాయంత్రానికి ఎలా జరిగిందని ప్రతిపక్ష రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ప్రధాని మోదీపై తీవ్రమైన ఒత్తిడి ఉందన్నారు. సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవటం ఇదే మొదటిసారి అని రాహుల్ అన్నారు. "అమెరికా ఒత్తిడితో ప్రధాని మోదీ వణికిపోయారు.

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...

### కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు





- రాష్ట్ర అభివృద్ధి, నిధుల సమీకరణే ప్రధాన అజెండా
- అమరావతి, విభజన హామీలపై చర్చించే అవకాశం
- ఐటీ, విద్యా రంగాల విస్తరణపై ప్రత్యేక దృష్టి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా, రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు లోకేశ్ రేపు (ఫిబ్రవరి 4) కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న లోకేశ్, బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు జరపనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు,

## రామగుండంలో అయోమయం, భయాలు, కుమ్మక్కు అనుమానాలు...

ప్రజాస్వామ్యానికి సవాల్‌గా మారిన రాజకీయ పరిణామాలు...




గోదావరిఖని//ఫిబ్రవరి03(ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు ఈ నెల 11న జరగనున్న నేపథ్యంలో ఇక్కడి రాజకీయ వాతావరణం రోజురోజుకూ మరింత సంక్లిష్టంగా మారుతోంది. ఒకనాడు ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా, కార్మిక ఉద్యమాల ఖిల్లాగా పేరుగాంచిన రామగుండం నేడు ఎన్నికల వేళ అయోమయానికి కేంద్రంగా మారిందన్న భావన ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోంది. అసలు అభ్యర్థులు ఎవరు, ఏ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు, ఏ పార్టీ నుంచి ఏ పార్టీకి ఎందుకు మారుతున్నారు అన్న ప్రశ్నలకు సమాధానాలు దొరకకపోవడం ప్రజలను ఆలోచనలో పడేస్తోంది.రామగుండం అంటే కేవలం ఒక ప్రాంతం మాత్రమే కాదు. కార్మిక ఉద్యమాలకు పునాదిరాయి, పోరాటాలకు చిరునామా. ఇలాంటి ప్రాంతంలో ఎన్నికలు అంటే ఉత్సాహం, రాజకీయ చర్చలు, సిద్ధాంతాల పోటీ ఉండాలి. కానీ ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో కనిపిస్తున్న దృశ్యాలు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎవరు ఎవరిని భయపెడుతున్నారు? ఎవరు ఎందుకు వెనక్కి తగ్గుతున్నారు? ఏ పార్టీ అభ్యర్థులు ఎందుకు అకస్మాత్తుగా మరో పార్టీలోకి వెళ్లిపోతున్నారు? అనే ప్రశ్నలు జవాబు లేని ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి.మాజీ నాయకులు, ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్న నేతలందరూ ఒకటే అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోందని

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- అధిక ధరలకు మద్యం విక్రయిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు
- దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలి
- అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచన



## మొదటి పేజి తరువాయి

### రామగుండంలో అయోమయం, భయాలు, కుమ్మక్కు అనుమానాలు...

విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలు అంటే ప్రజాస్వామ్యానికి పండుగ లాంటివి. ప్రజలు తమ ప్రతినిధులను స్వేచ్ఛగా ఎన్నుకునే అవకాశం. కానీ రామగుండంలో ఆ స్వేచ్ఛకు అడ్డు పడుతున్న పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా? అన్న సందేహం ప్రజలను కలవరపెడుతోంది. గెలుపు ఓటమిని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాల్సిన రాజకీయాలు, ఇక్కడ మాత్రం భయభ్రాంతులు, బెదిరింపులు, అనుమానాల మధ్య నడుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా రామగుండం నియోజక వర్గంలోనే ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఉత్పన్నమవుతున్నాయన్నది మరో ప్రశ్న. ఒక పార్టీ కార్పొరేట్ అభ్యర్థులు మరో పార్టీలోకి, అక్కడి అభ్యర్థులు ఇంకొక పార్టీలోకి మారడం వెనుక ఏం జరుగుతోంది? ఇది రాజకీయ కుమ్మక్కా, లేక ఎవరికో తెలియని ఒత్తిళ్ల ఫలితమా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఎన్నికల అనంతరం ఎదుర్కోవాల్సిన రాజకీయ పరిణామాలను ఎన్నికల ముందే భయంగా చూపిస్తూ అభ్యర్థులను పార్టీలు మార్చించడమేంటి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రామగుండం మామూలు ప్రాంతం కాదు. పోరాటాల గడ్డ, కార్మిక స్ఫూర్తికి ప్రతీక. అలాంటి ప్రాంతంలో ఈ విధమైన చిత్ర విచిత్ర రాజకీయాలు చోటు చేసుకోవడం ప్రజలకు మింగుడు పడటం లేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎవరు ఎవరికి అమ్ముడుపోతున్నారు? ఎవరు ఎవరిని కొనుగోలు చేస్తున్నారు? అన్న అనుమానాలు రాజకీయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక ప్రధాన పార్టీలకు దీటుగా పలు పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లు కూడా రంగంలో ఉండటం ఎన్నికల పోటీని మరింత ఆసక్తికరంగా మార్చింది. కొన్ని ప్రధాన పార్టీలు మేమే గెలుస్తామన్న ధీమాతో ముందుకు సాగుతున్నా, లోపల ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు మాత్రం ఈసారి చిత్ర విచిత్ర పరిణామాలకు వేదికగా మారాయని చెప్పడంలో అతిశయోక్తి లేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ నెల 11 వరకు ఈ రాజకీయ గందరగోళం ఏ మలుపు తిరుగుతుందో, ప్రజాస్వామ్య విలువలు నిలబడతాయా లేక అనుమానాలే మిగులుతాయా అన్నది వేచి చూడాల్సిందే. పోరాటాల ఖిల్లా రామగుండం మరోసారి తన ప్రజాస్వామ్య చైతన్యాన్ని చాటుతుందా, లేక ఈ అయోమయం మరింత పెరుగుతుందా అన్న దానిపై ప్రజలంతా వెయ్యి కన్నులతో ఎదురుచూస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలు.. మంత్రులకు సీఎం దిశానిర్దేశం

అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా ఇంఛార్జ్ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోజు వారి రిపోర్ట్ తనకు అందించాలని ఈ సందర్భంగా మంత్రులకు స్పష్టం చేశారు. ఇక అసంతృప్తి నేతలను బుజ్జగించాలని మంత్రులకు సీఎం రేవంత్ సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలతోపాటు పలు మున్సిపల్ కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. నామినేషన్ల విత్ డ్రా సైతం నేటితో ముగిసింది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 13వ తేదీన వెలువడనున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే ఎవరికి వారు రంగంలోకి దిగి తమ సత్తా చాటేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి.

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

అమరావతి : మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. దీని వల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని వెల్లడించారు. ఎక్సైజ్ అధికారులు నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, అధిక ధరలకు విక్రయాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

### అమెరికాతో వాణిజ్య ఒప్పందం

## ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మైలురాయి

ఒక చారిత్రక మైలురాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ఒప్పందాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రధాని మోదీకి సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని సీఎం తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటుందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. సుంకాలు 18 శాతం తగ్గించడం రైతులకు గొప్ప వరం: సుంకాలు తగ్గిస్తానన్న ట్రంప్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన ఉపముఖ్యమంత్రి పవన్, అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. అమెరికా సుంకాలు 18 శాతం తగ్గించడం రైతులకు గొప్ప వరమని పవన్‌కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. భారత్‌అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం: ప్రధాని మోదీ నాయకత్వంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారతదేశానికి గొప్ప విజయమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మోదీ దూరదృష్టి గల నాయకత్వంలో కీలక ముందడుగు సాధించామని కొనియాడారు. అమెరికా టారిఫ్‌లను 25 శాతం నుంచి 18 శాతం సుంకాల తగ్గింపు భారత ఎగుమతులు, తయారీ రంగానికి భారీ ఊతమిచ్చే నిర్ణయమన్నారు. ఈ మార్పు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సముద్ర ఆహార ఎగుమతులు, ఎంఎస్ ఎంఈలు, వ్యవసాయ ఎగుమతులు, అభివృద్ధి చెందుతున్న తయారీ హబ్‌లు ప్రత్యక్షంగా లాభపడనున్నాయని పేర్కొన్నారు. భారత్‌అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడనుందని అభిప్రాయపడ్డారు. ఈ కీలక ఒప్పందాన్ని సాధించిన చర్చా బృందాలకు, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖలకు, అలాగే రెండు దేశాల నాయకత్వాలకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ లోకేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...
## కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు

విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు. అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ.92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హై-స్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

## మేడారం జాతర విజయవంతం

కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

సరికాదని అన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లు కేటాయించామని, మేడారం జాతరకు కేంద్రం రూ.3.70 కోట్లు కేటాయించిందని అన్నారు. నైనీ బొగ్గు బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకుందని విమర్శించారు.

## సంగారెడ్డిలో ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు

రెబల్స్ బెడద తప్పడం లేదు. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ అభ్యర్థులకు హెచ్చరిక జారీ చేశారు. తనను, పార్టీ నిర్ణయాన్ని కాదని ఎవరైనా నామినేషన్ వేస్తే వారిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు ఉంది. అయితే పార్టీ అధిష్ఠానం ఇప్పటికే అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసింది. పోటీకి ఆసక్తి చూపుతున్న మిగిలిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుని పార్టీ బీ-ఫామ్ ఇచ్చిన అభ్యర్థులకు సహకరించాలని జగ్గారెడ్డి సూచిస్తున్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం - సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ

### మొదటి పేజి తరువాయి

ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్ షీట్ లో ఎందుకు మిస్ అయ్యాయనే దానిపై ప్రధానంగా చర్చ జరిగింది. విచారణ అంశాలు, ఛార్జ్ షీట్ లో అంశాలు, ప్రభుత్వ నివేదికలో తేడాలపై అధ్యయనం చేసి వాస్తవాలను సమర్పించేందుకు విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కమిటీ ఏర్పాటు చేసి నిర్ణీత కాలపరిమితిలో నివేదిక తెప్పించుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు మీడియాకు వివరించారు. తప్పు జరుగుతోందని తెలిసినా నాటి పాలకులు మౌనంగా ఉన్నారని స్పష్టమవుతోందన్నారు. సిట్ నివేదికతో పాటు ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సమాచారం పైనా సుదీర్ఘంగా చర్చించామన్నారు. తిరుమల లడ్డూలో పందికొవ్వు కలిసిందని ఎన్డీడీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారని పయ్యావుల గుర్తు చేశారు. బీఫ్ టాలో, లార్డ్, ఫిష్ ఆయిల్ లడ్డూకి వాడిన రసాయనాల్లో వాడినట్లు ఎన్డీడీబీ నిర్ధారించిందని వెల్లడించారు. తన వద్దకు వచ్చిన వాస్తవాలు సీఎం ప్రజల ముందు పెట్టాలా వద్దా అని ప్రశ్నించారు. ఎన్డీడీబీ నివేదిక తరహాలోనే లడ్డూలో రసాయనాల వాడకంపై 2022 వైఎస్సార్సీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నాటి ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఆ నివేదిక ఆధారంగా నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా మరింత ప్రోత్సహించటాన్ని ఏమి అనాలని నిలదీశారు. చుక్క పాలు లేకుండా నెయ్యి అంటూ రసాయనాలు తయారు చేసిన విధానంపై ప్రజల్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. ఫేక్ డాక్యుమెంట్స్ తో వైష్ణవి డెయిరీ నెయ్యి కొనుగోళ్లు టెండర్లలో పాల్గొంటోందని తెలిసి కూడా నాడు మౌనం వహించిన వారంతా నేరస్థులేనని వ్యాఖ్యానించారు. ఘోరమైన నేరంలో భాగస్వాములైన వారిపై చర్యలు తీసుకోవడం కోసమే విచారణ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తేల్చి చెప్పారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శకత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప రాజకీయ కోణం ఇందులో లేదు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోంది. తిరుమల లడ్డూలో కల్తీ జరిగింది కానీ జంతు కొవ్వు లేదన్నట్లు వైఎస్సార్సీపీ నేతల మాటలు ఉన్నాయి. లడ్డూలో కల్తీని వైఎస్సార్సీపీ సమర్థిస్తోందా? 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. హిందూ ధర్మం మూలాలను దెబ్బతీసే విధంగా వైసీపీ చర్యలు ఉన్నాయి. అజెండా అంశాలు పక్కన పెట్టి మరీ కల్తీ లడ్డూ వ్యవహారంపైనే చర్చించాం. -పయ్యావుల కేశవ్, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, మంత్రులు గత ప్రభుత్వ హయాంలోనే కల్తీ: వైఎస్సార్సీపీ హయాంలో టెండర్ నిబంధనల్ని సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని కేబినెట్ అభిప్రాయపడింది. ఈవోగా ఉన్న సింఘాల్ సడలించిన నిబంధల్ని తిరస్కరించే విచక్షణాధికారం ఉన్నప్పటికీ ఆ దిశగా నిర్ణయం తీసుకోకపోవటాన్ని మంత్రివర్గం తప్పుబట్టింది. వైఎస్సార్సీపీ హయాంలో 2022లో చేయించిన సీఆర్టీఐ నివేదికలోనే కల్తీ నిర్ధారణ అయినా చర్యలు తీసుకోకపోవటాన్ని మంత్రివర్గం తప్పుబట్టింది. సిట్ నివేదికతోపాటు ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంపై కేబినెట్ లోతుగా చర్చించింది. లడ్డూలో రసాయనాలు వాడకం అంశంలో విస్తుపోయే అంశాలు బయట పడుతున్నాయని మంత్రులు తెలిపారు. అడ్వకేట్ జనరల్ ను మంత్రివర్గం కేబినెట్ కు పిలిపించింది. సిట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా న్యాయపరంగా తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ తో చర్చించారు. నివేదికలోని ప్రతి అంశంపై లోతుగా మంత్రివర్గంలో చర్చించారు. మంత్రి పార్థసారథి వివరణ: వైఎస్సార్సీపీ హయాంలో కొనుగోలు కమిటీలో తాను, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సభ్యులుగా ఉన్నా తమని సమావేశానికి కనీసం ఆహ్వానించలేదని మంత్రి పార్థసారథి క్యాబినెట్ దృష్టికి తీసుకొచ్చారు. తమను పిలవకపోగా కొనుగోలు కమిటీలో సభ్యులు కానీ కరుణాకర్ రెడ్డి పాల్గొన్న విషయాన్ని మంత్రివర్గానికి పార్థసారథి వివరించారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కమిటీలో లేని కరుణాకర్ రెడ్డిలు నిబంధనలు సడలించి కల్తీకి తెరలేపారని మంత్రివర్గం అభిప్రాయపడింది. కల్తీ రసాయనాలతో 20 కోట్ల లడ్డూలను తయారుచేసి పంపిణీ చేయటాన్ని తీవ్రంగా మంత్రివర్గం తప్పుబట్టింది. అయోధ్య రామమందిరానికి సైతం అవే కల్తీ లడ్డూలు

# ప్రధాని మోదీ వణికిపోయి దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

### మొదటి పేజి తరువాయి

అమెరికాకు మోదీ మన దేశాన్ని అమ్మేశారు. నాలుగు నెలలుగా నిలిచిన ఒప్పందంపై అకస్మాత్తుగా సోమవారం రాత్రి మోదీ సంతకం చేశారు. సంతకం చేయాలని మోదీపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. అమెరికా ఒత్తిడితోనే ఒప్పందంపై మోదీ రాజీపడ్డారు. ప్రజల కష్టార్జితాన్ని మోదీ అమెరికాకు దోచిపెట్టారు. నరేంద్ర మోదీ ఇమేజ్‌ను వేలాది కోట్ల రూపాయలు వ్యయం చేసి తీర్చిదిద్దారు. అందుకే మన ప్రధాని రాజీపడాల్సి వచ్చింది. ఎవరు చేశారు? ఎలా చేశారు? అనేది దేశప్రజలు ఆలోచించాలి. కానీ చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతను అడ్డుకున్నారు. దేశ రైతుల కష్టాన్ని ఈ ఒప్పందంలో మోదీ అమ్మేశారు. కేవలం రైతులనే కాదు దేశాన్ని కూడా అమ్మేశారు. అందుకే నన్ను సభలో మాట్లాడనివ్వలేదు."

**రాహుల్‌గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత**

వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు : రాహుల్ గాంధీ

"అదానీపై అమెరికాలో ఓ కేసు ఉంది. వాస్తవానికి ఆ కేసు మోదీపై పెట్టాల్సిన కేసు. వారు అదానీని టార్గెట్ చేయటంలేదు. వారు నరేంద్ర మోదీ ఆర్థిక నిర్మాణాన్ని టార్గెట్ చేశారు. రెండోది ఎప్‌స్టీన్ ఫైల్స్ అవి ఇంకా విడుదల కాలేదు. అమెరికా బయటపెట్టని ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో చాలా విషయాలున్నాయి. ఎప్‌స్టీన్ ఫైల్స్ విషయంలో మోదీపై చాలా ఒత్తిడి ఉంది. వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు. ప్రధాని అమెరికాకు ఎందుకు లొంగిపోయారన్నది ప్రజలు అర్థం చేసుకోవాలి." అని రాహుల్ గాంధీ అన్నారు.

**రాహుల్ గాంధీ విమర్శలకు బీజేపీ కౌంటర్**

మరోవైపు వాణిజ్య ఒప్పందం విషయమై అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ తలొగ్గారన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలను అధికారపక్షం తిప్పికొట్టింది. కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్షాలు దేశ ప్రయోజనాలకు అనుకూలమా?లేక వ్యతిరేకమా? చెప్పాలని బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ డిమాండ్ చేశారు.

**పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు**

అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ దుయ్యబట్టారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఓ ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగడంతో సభను కాసేపు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత కూడా సభ అదుపులోకి రాకపోవడంతో బుధవారానికి లోక్ సభ వాయిదా పడింది. అనంతరం ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగారు. ఈ ఆందోళనలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. సరెండర్ మోదీ, ఎప్‌స్టీన్ మోదీ, మోదీ-ట్రంప్ భాయీ భాయీ అంటూ నినాదాలు చేశారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం- రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదు

### మొదటి పేజి తరువాయి

వెనిజువెలా నుంచి ముడి చమురును కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించాయి. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన చర్చల అనంతరం వెలువడిన ఈ ఒప్పందంపై వస్తున్న సందేహాలకు ప్రభుత్వ వర్గాలు మంగళవారం పూర్తి వివరణ ఇచ్చాయి.

రైతులే మాకు ముఖ్యం

అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్యం అంటే భారతీయ రైతులు నష్టపోతారనే ఆందోళన ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టతనిచ్చాయి. "మా చర్చల్లో ప్రధాన అజెండా రైతుల రక్షణే. వ్యవసాయం, డెయిరీ రంగాలు భారత్‌కు గుండెకాయ లాంటివి. ఈ రంగాల్లోకి విదేశీ ఉత్పత్తులను ఇష్టారీతిన అనుమతించం. 'కీ ప్రొటెక్షన్స్' విషయంలో ఎక్కడా తగ్గలేదు. మార్కెట్ విస్తరణ జరుగుతున్నా, దేశీయ రైతుల ప్రయోజనాలకు రక్షణ కవచం ఉంటుంది" అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు భరోసా ఇచ్చాయి.

వెనిజువెలా ఆయిల్ ఎందుకు?

ఇంధన సరఫరా విషయంలో భారత్ తన విదేశాంగ విధానానికి కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. "మేము చమురు ఎక్కడి నుంచి కొనాలనేది ఆయా మార్కెట్ రేట్లపై ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ ఆంక్షలు లేని ఏ దేశం నుంచైనా మేము ఆయిల్



కొంటాం. గతంలో వెనిజువెలాపై ఆంక్షలు ఉన్నాయి కాబట్టి కొనలేదు. ఇప్పుడు ఆంక్షలు తొలగిపోయాయి. కాబట్టి కచ్చితంగా కొంటాం" అని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు.

ట్రంప్ మాస్టర్ ప్లాన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా దీనిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు రోజుల క్రితం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "మేము ఒక డీల్ కుదుర్చుకున్నాం. భారత్ ఇకపై వెనిజువెలా నుంచి ఆయిల్ కొంటుంది. ఈ కాన్సెప్ట్‌పై ఒప్పందం జరిగింది" అని ఆయన వెల్లడించారు. అటు రష్యాను దెబ్బకొట్టడానికి, వెనిజువెలాను దగ్గర చేసుకోవడానికి ట్రంప్ ఈ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా, భారత్ పై విధించిన టారిఫ్ లను కూడా ట్రంప్ ఎత్తేశారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ తర్వాత ట్రంప్ ఈ గుడ్ న్యూస్ చెప్పారు. భారతీయ వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. ఇది భారత ఎగుమతిదారులకు పెద్ద ఊరట. పరస్పర సుంకాల తగ్గింపు ద్వారా ఇరు దేశాలకు మేలు జరుగుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

సంబంధాలు మళ్లీ పట్టాలెక్కాయి

గత ఏడాది కాలంగా భారత్-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనడంపై ట్రంప్ ఆగ్రహంతో ఉన్నారు. భారత్ పై ప్రతీకారంగా భారత వస్తువులపై 50 శాతం వరకు సుంకాలు విధించారు. ఇది దశాబ్ద కాలంలోనే అత్యంత గడ్డు పరిస్థితి. కానీ తాజా ఒప్పందంతో ఆ మబ్బులన్నీ విడిపోయాయి. వ్యూహాత్మక, ఆర్థిక సహకారం మళ్లీ బలపడింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.45 లక్షల కోట్లు) చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశీయ ప్రాధాన్యతలను కాపాడుకుంటూనే, అమెరికాతో బంధాన్ని పెనవేసుకోవడమే ఈ ఒప్పందం సారాంశం అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఈ ఒప్పందం అమలుకు సంబంధించిన పూర్తి విధివిధానాలు వెల్లడికానున్నట్లు అధికారులు తెలిపారు.

# పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు

**సుస్థిర ప్రగతికి దోహద పడేలా బడ్జెట్ ఉందన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**ఉచితాల కోసమే బడ్జెట్ అన్నట్లుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపాటు**

**3 హైస్పీడ్ రైల్ కారిడార్లు రాబోతున్నాయని వెల్లడి**

హైదరాబాద్: ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బడ్జెట్ సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్‌లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు : ప్రతి జిల్లాకు బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని వివరించారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

"సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెట్ అంటే ఉచితాలు ప్రవేశపెట్టడమే అనే విధంగా ఆలోచిస్తున్నారు. కానీ ఈ ఏడాది బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా దేశంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం, బావితరాల భవిష్యత్ కోసం, 2047లో భారతదేశం ఒక అభివృద్ధి చేసిన దేశంగా పరివర్తన చెందేందుకు వేస్తున్న మరో అడుగు ఈ సంవత్సరం బడ్జెట్. హైదరాబాద్ కు రైల్వే ఉండటం వల్ల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి"- కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి మారబోతోంది : కాజీపేట రైలు మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు 70 శాతం పూర్తయ్యాయని కిషన్ రెడ్డి వెల్లడించారు. కొమురవెల్లి, జోగులాంబ స్టేషన్లను త్వరలోనే ప్రారంభించబోతున్నట్లుగా చెప్పారు. ఇప్పటికే 5 వందే భారత్, రెండు అమృత్ భారత్ రైళ్లను కేంద్రం తెలంగాణకు ఇచ్చిందన్నారు. కవచ్ సాంకేతికత ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆ పనులు రాష్ట్రంలో వేగంగా జరుగుతున్నాయన్నారు. దేశంలోనే కవచ్ పనులు పూర్తిచేసుకున్న రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. రైల్వే హబ్ గా కూడా హైదరాబాద్ కాబోతుందన్నారు.

గ్రామీణ, పట్టణ సంస్థలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేసినట్లుగా కిషన్ రెడ్డి వివరించారు. ఐటీ, డిజిటల్, హైస్పీడ్ రైలు



కారిడార్ లాంటి పలు అంశాలకు పెద్దపీట వేయడం జరిగిందని కిషన్ రెడ్డి వివరించారు. 23 లక్షల ఎంఎస్ ఎమ్ ఈలు తెలంగాణలో ఉన్నాయన్న ఆయన ఈ బడ్జెట్ సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. గ్లోబల్ బయో ఫార్మాహబ్ గా హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అర్బన్ డెవలప్ మెంట్ కోసం హైదరాబాద్ కు నిధులు కేటాయిస్తామని వివరించారు. కర్ణాటక తర్వాత తెలంగాణ ఐటీ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్న ఆయన ఈ రంగంలో పన్నులు తీసుకురావడం ఎంతో మేలన్నారు. పై కిషన్ రెడ్డి విమర్శలు : పార్లమెంటులో ఒక్క ఎంపీ ఉన్న కమ్యునిస్టులు మోదీని గద్దెదించుతారా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ముందు కమ్యూనిస్టుల పార్టీలు కనుమరుగు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. ఎస్ ఐఆర్ దేశం అభివృద్ధి కోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులకు అర్థం కాకపోతే ఏం చేస్తామని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ దగా వల్ల సింగరేణి భ్రష్టు పట్టిందన్నారు.

### మొదటి పేజి తరువాయి

# వాణిజ్య ఒప్పందానికి ఓకే

చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం(ఇందులో రష్యా నుంచి చమురు కొంటున్నందుకు విధించిన 25 శాతం అదనపు సుంకం ఉంది) సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి. శ్వేతసౌధం కూడా ఈ అదనపు సుంకాల తొలగింపును ధ్రువీకరించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ట్రంప్ ఫోన్ చేశారు. అనంతరం తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో ప్రకటన చేశారు. "ప్రధాని మోదీతో మాట్లాడటాన్ని గౌరవంగా భావిస్తున్నా. నాకున్న గొప్ప స్నేహితుల్లో ఆయన ఒకరు. భారత్‌కు ఆయన శక్తిమంతమైన, గౌరవప్రదమైన నాయకుడు. మేం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు, రష్యా చమురు కొనుగోలు నిలిపివేత, అమెరికా, వెనెజువెలా నుంచి భారత్ మరింత చమురు కొనుగోలు వంటి అంశాలపై చర్చించాం. ఇది ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకగలదని అనుకుంటున్నా. మోదీపై గౌరవంతో ఆయన విజ్ఞప్తిమేరకు వెంటనే వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నా. అమెరికా



ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత ప్రధాని కట్టుబడి ఉన్నారు. 500 బిలియన్ డాలర్లకుపైగా విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు, ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లకు అదనంగా మరిన్ని దిగుమతులకు ఆ దేశం సిద్ధంగా ఉంది. వారితో మాకున్న అద్భుతమైన బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ముందుకు సాగనుంది. మోదీ, నేను అన్ని విషయాలను చక్కబెడుతున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచీ 18 శాతం అమెరికా సుంకమే అమలు కానుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎంతో సంతోషకరమని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. 'అద్భుత ప్రకటన చేసినందుకు 140 కోట్ల మంది భారతీయుల తరఫున అధ్యక్షుడు ట్రంప్‌నకు చాలా చాలా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. అయితే ఆయన వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించలేదు. 'ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పని చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరుచుకుంటాయి. ప్రపంచ శాంతికి, సుస్థిరతకు, సుసంపన్నతకు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతిస్తుంది. రెండు దేశాల భాగస్వామ్యాన్ని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ఆయనతో సన్నిహితంగా కలిసి పని చేసేందుకు ఎదురుచూస్తున్నా' అని మోదీ వివరించారు.

ఆకాంక్ష TGTEL/25/A1964 తెలుగు సంచలన దిన పత్రిక
బుధవారం- 04 - జనవరి - 2026

# సంపాదకీయం

## పీఎస్‌యూల పునరుజ్జీవనానికి కొత్త స్ఫూర్తి


దేశంలో అతిపెద్ద కోకింగ్ కోల్ ఉత్పత్తిదారు, కోలిండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్, ఈ సంవత్సరం జనవరి 19న ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్ పరిస్థితులు ఆశాజనకంగా లేనప్పటికీ ఈ సంస్థ ఐపీఓ చరిత్ర సృష్టించింది. రూ.1,070 కోట్లను సేకరించడానికి ఆఫర్‌లో ఉన్న 46 కోట్ల షేర్ల కోసం 147 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. 90 లక్షలకు పైగా అప్లికేషన్లు దాఖలయ్యాయి. భారత ప్రభుత్వరంగ సంస్థల విజయవంతమైన ఐపీఓ లిస్టింగ్ ఇదొక్కటే కాదు. ఈ ఒరవడి గత కొన్నేళ్లుగా ఇలాగే స్థిరంగా కొనసాగుతోంది. గత 78 సంవత్సరాల కాలంలో దాదాపు 15 ప్రభుత్వరంగ సంస్థలు భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ అవడంతోపాటు అవసరమైన మూలధనాన్ని సేకరించగలిగాయి. వాటాదారుల షేర్ల విలువను పెంచడంతో పాటు రిటైలర్ల సంపదను కూడా సృష్టించగలిగాయి. 2017 నుంచి, భారతదేశంలో ఇంజనీరింగ్, నిర్మాణం, రైల్వే, రక్షణ, ఇంధన సంబంధిత రంగాలలో 10కి పైగా అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థలు స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయ్యాయి. తద్వారా, దిగువ పేర్కొన్న కంపెనీలలో, మూలధన మార్కెట్ విలువ రూ. 1.40 లక్షల కోట్ల నుంచి రూ. 8.53 లక్షల కోట్లకు పెరిగింది ఇది 513 శాతం భారీ పెరుగుదల. ఆగస్టు, 2017లో రూ.7,096 కోట్లతో లిస్టింగ్ అయిన కొచ్చిన్ షిప్‌యార్డ్ మార్కెట్ మూలధనం 31 డిసెంబర్, 2025 నాటికి రూ.42,634 కోట్లకు (501 శాతం) పెరిగింది. అక్టోబర్, 2020లో రూ.3,489 కోట్లతో లిస్టింగ్ అయిన మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ మార్కెట్ మూలధనం 31 డిసెంబర్, 2025 నాటికి ఏకంగా రూ.1,00,000 కోట్లకు (అంటే 2,766శాతం!) పెరిగింది. అదేవిధంగా, జూలై, 2018లో రూ.4,254 కోట్లతో లిస్టింగ్ అయిన =Xుజూ లిమిటెడ్ మార్కెట్ మూలధనం రూ. 11,652 కోట్లకు (174శాతం) పెరిగింది. ఇంటర్నేషనల్ సెప్టెంబర్, 2018లో రూ.3,919 కోట్ల నుంచి రూ.16,704 కోట్ల (326 శాతం)కు పెరిగింది. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఏప్రిల్, 2019లో రూ.3,972 కోట్ల నుంచి రూ.74,508 కోట్లకు (1,776శాతం) పెరిగింది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ జనవరి, 2021లో రూ.32,475 కోట్ల నుంచి రూ.1,63,000 కోట్లకు (402శాతం) పెరిగింది. అంతేగాక, ఇండియన్ రైల్వే క్యాటరింగ్ & టూరిజం కార్పొరేషన్ అక్టోబర్, 2019లో రూ.11,658 కోట్ల నుంచి రూ.54,764 కోట్లకు (370శాతం), రైల్ టెల్ కార్పొరేషన్ (ఫిబ్రవరి, 2021) రూ.3,896 కోట్ల నుంచి రూ.11,924 కోట్లకు (206శాతం), హౌసింగ్ & అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (మే, 2017) రూ.14,514 కోట్ల నుంచి రూ.45,683 కోట్లకు (215 శాతం), హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (మార్చి, 2018) రూ.37,731 కోట్ల నుంచి రూ.2,93,000 కోట్లకు (676శాతం), ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (నవంబర్, 2023) రూ.16,124 కోట్ల నుంచి రూ.39,301 కోట్లకు (144శాతం) పెరిగింది. ఈ పీఎస్‌యూలు అన్నీ మొత్తంగా తమ మూలధన మార్కెట్ విలువను రూ.1,39,128 కోట్ల నుంచి రూ. 8,53,170 కోట్లకు (అంటే దాదాపు 513 శాతానికి) పెంచుకున్నాయి. భారీ పెరుగుదల ఇది.గతంలో, ప్రభుత్వరంగ సంస్థలు మూలధన పెట్టుబడులు, ఇతర విస్తరణ పనుల కోసం సంబంధిత మంత్రిత్వ శాఖల బడ్జెట్ కేటాయింపులపై ఆధారపడాల్సి వచ్చేది. దీనికోసం ఆయా మంత్రిత్వ శాఖల్లో వివిధ విభాగాలతో విస్తృతమైన చర్చలు జరపాల్సి రావడమే కాకుండా నిధులను విడుదల చేయించుకోవడానికి చాలా సమయం పట్టేది. నేడు నిర్ణయాలు అమలు చేయడంలో ఎంతో వేగాన్ని ప్రదర్శిస్తున్న ఈ సంస్థలు నిధుల కోసం ఎదురుచూసే స్థితి నుంచి.. ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు నిధులు సమకూర్చే స్థాయికి ఎదిగాయి. గత పరిస్థితులతో పోలిస్తే ఇది రివర్స్ ట్రెండ్.ఉదాహరణకు, క్రిటికల్ మినరల్స్ రంగంలో భారతదేశ దీర్ఘకాల అవసరాల దృష్ట్యా స్థిరమైన సప్లయ్ చైన్‌ను బలోపేతం చేసేందుకు కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ జనవరి 2025లో 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించింది. దీని కోసం రూ.34,300 కోట్ల అంచనా వ్యయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. అందులో రూ. 1,500 కోట్లు మాత్రమే బడ్జెట్ నుంచి లభిస్తున్నాయి. వివిధ మంత్రిత్వ శాఖల విభాగాల సంపూర్ణ సమన్వయం విధానంతో కేంద్ర ప్రభుత్వం సమకూర్చే ఇతర పెద్ద మొత్తాన్ని అటుంచితే, 50శాతానికి పైగా నిధులు అంటే.. రూ.18,000 కోట్లు వివిధ మంత్రిత్వ శాఖల పరిధిలోని ప్రభుత్వరంగ సంస్థలు సమకూరుస్తున్నాయి. వీటిలో గనుల మంత్రిత్వ శాఖ నుంచి ఖాూదీXూ, బొగ్గు శాఖ నుంచి కోలిండియా లిమిటెడ్, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్, ఉక్కు శాఖ నుంచి స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ నుంచి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, పెట్రోలియం శాఖ నుంచి ఆయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ వంటివి ఉన్నాయి. రానున్న రోజుల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడానికి, సంబంధిత సాంకేతికతను మెరుగుపరిచేందుకు ఈ సంస్థల నుంచి సేకరించే పెట్టుబడులను ఉపయోగిస్తారు. ఎన్‌సీఎమ్ఎమ్ కోసం పీఎస్‌యూల నుంచి పెట్టుబడులను తీసుకొచ్చిన ఈ వ్యూహాత్మక విధానం రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టే వివిధ కీలకమైన కార్యక్రమాలకు అవసరమైన నిధులను సమకూర్చేలా.. కేంద్ర ప్రభుత్వానికి ఒక మంచి అవకాశం అందించింది. చాలా వరకు మార్కెట్లు స్థిరమైన పెట్టుబడులు కొనసాగించిన వాటాదారులకు మాత్రమే మంచి లాభాలను అందిస్తాయి. బీసీసీఎల్ విషయానికి వస్తే.. నష్టాల్లో ఉన్న పీఎస్‌యూగా ముద్రపడటం

# బడ్జెట్‌లో తెలంగాణకు 'సున్నా'




ఎన్నో ఆశలతో బడ్జెట్ కోసం ఎదురుచూసిన మధ్యతరగతికి నిరాశే ఎదురైంది. వికసిత్ భారత్ అంటూనే 'డల్' బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కర్తవ్య పథ్ అంటూనే ఖర్చుల విషయంలో కన్నెర్రజేసింది. ఈ బడ్జెట్‌లో మిడిల్ క్లాస్‌కు ఎటువంటి పెద్ద ట్యాక్స్ ఊరట లేదు. పెద్దపాటి ఆదాయ పన్ను స్లాబుల్లో సందర్భీకృతమైన ఊరట కూడా కనిపించలేదు. అటు స్టాక్ మార్కెట్‌లో సంస్కరణలు తెస్తామని ప్రకటిస్తూనే స్టాక్ మార్కెట్ కుప్పకూలే విధంగా బడ్జెట్ ప్రతిపాదనలు సాగాయి. వికసిత్ భారత్ లక్ష్యంగా గ్రామీణ ఆర్థికాన్ని బలోపేతం చేస్తూ యువత, మహిళ, అన్నదాతలకు అత్యధిక నిధులు కేటాయిస్తారని ఆశించగా నిరాశే ఎదురైంది.. ఆర్థిక సర్వేలో పేర్కొన్నట్టు 6.8-7.2 మధ్య వాస్తవ వృద్ధిని సాధించాలనే లక్ష్యానికి అనుగుణంగా నిధుల కేటాయింపు జరగలేదు. ఆర్థిక వ్యవస్థలో ప్రజల వినియోగం పెరిగితేనే డిమాండ్ పెరుగుతుంది. మార్కెట్‌లో డిమాండ్ పెరిగితేనే ఉత్పత్తి పెరుగుతుంది, తద్వారా జీడీపీ పెరిగి ఉద్యోగావకాశాలు కూడా పెరిగి, నిరుద్యోగం తగ్గి పేదరికం మరింత తగ్గుతుంది. ఇది సింపుల్ సూత్రం. మరి వినియోగం పెరగాలంటే పన్నుల విధింపులో ఉపశమనం ఉండాలి. పన్నులు తగ్గాలి. పన్నుల హేతుబద్ధీకరణ జరగాలి. కానీ పన్ను స్లాబుల్లో ఎలాంటి ఊరట లభించలేదు. తగ్గకపోగా పెట్టుబడులను ప్రోత్సహించే మూలధన మార్కెట్‌లో ఆశలకు కొత్త బడ్జెట్ పూర్తి విరుద్ధంగా ఉంటూ వినియోగదారులలో నిరాశను కలిగించింది. ఈ బడ్జెట్ మదుపర్ల ఆశలను పూర్తిగా తుంచి వేసి మార్కెట్ సెంటిమెంట్‌లను మరింత దెబ్బతీసింది. అంటే బడ్జెట్ ప్రతిపాదనలు మార్కెట్‌కు నచ్చలేదు అని అర్థం. పన్నుల నుండి తప్పించుకునే వారిని పన్ను పరిధిలోకి తేవడం, పన్ను వసూళ్లలో సాంకేతికత, హేతుబద్ధీకరణ తీసుకురావడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలి తప్ప అధిక పన్నులు వేసి కాదు. తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా మిగిలింది. తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిడ వికసిత్ భారత్‌కు వెన్నుదన్నుగా నిలుస్తామని రాష్ట్రానికి ప్రగతి రెక్కలు తొడిగి లక్ష్యాన్ని సాధించడానికి తమకూ అవకాశమివ్వాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనలు చేసింది. వాటిపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌పై తెలంగాణకు భారీ ఆశలు ఉన్నాయి. అయితే రాష్ట్ర ప్రతిపాదనలను కేంద్రం పెడచెవిన పెట్టింది. దాదాపు 1.2 లక్షల కోట్ల విలువతో తెలంగాణ రాష్ట్రం ఈ నూతన బడ్జెట్ కోసం కేంద్రానికి చేసిన ప్రతిపాదనలలో ముఖ్యమైనవి ఇవి. హైదరాబాద్ చుట్టూ 350 కి.మీ పక్కా రోడ్ల అభివృద్ధికి రూ.45,000 కోట్లు, గ్రీన్‌ఫీల్డ్ రహదారుల అభివృద్ధి కోసం రూ.45,000 కోట్లు, 4 విమానాశ్రయాలు (మామునూరు, ఆదిలాబాద్, పాల్వంచ, బసంత్‌నగర్) నిర్మించడానికి రూ.1,100 కోట్లు, 350 కి.మీ పొడవు రైల్వే మార్గాలకు నిధులు, హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూ.2,426 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.17 వేల కోట్ల మంజూరును కోరింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏప్రాజెక్టును కూడా పరిగణించకుండా కేంద్రం మొండిచేయి చూపింది. అయితే, కేంద్రం కేవలం హైదరాబాద్-బెంగళూర్, హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-పుణె మధ్య మూడు హైస్పీడ్ రైలు మార్గాలపై ముక్తసరి ప్రకటన తప్ప తెలంగాణకు ఈ బడ్జెట్‌లో ఏ కేటాయింపులూ చేయలేదు. 8 మంది ఎంపీలను కేంద్రానికి ఇచ్చిన తెలంగాణకు ఇచ్చింది మాత్రం సున్నా. 16వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి నిధులు తగ్గబోతున్నాయి. అలాగే పన్ను రేట్ల హేతుబద్ధీకరణ వలన కూడా రాష్ట్రం రూ.7 వేల కోట్లకు పైగా నష్టాలను చూడబోతున్నది. ఆ దిశగా ఆలోచించి కొన్ని గ్రాంట్లను విడుదల చేయాలని తెలంగాణ కోరింది. కానీ ఆ దిశగా కూడా బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ హబ్‌గా ఉంది. కానీ, దానిని కూడా ముంబయికి తరలించారు. రీజినల్ మెడికల్ హబ్ అని మెన్షన్ చేసినా అందులో కూడా తెలంగాణ లేదు. మూసీ ప్రక్షాళన కోసం ప్రధాని, పలువురు కేంద్ర మంత్రులను కలిసినా సాయం అందలేదు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించినా టూరిజం విషయంలో కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదు. రూ.57.47 లక్షల కోట్ల బడ్జెట్‌లో తెలంగాణకు కొంతమేర నిధులు ఇచ్చినా వికసిత్ భారత్‌కు మరింత సాయం అందించలేదు. పలు రంగాలకు అరకొర నిధుల కేటాయింపు వలన వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం కష్టం అవుతుంది.

# కళ్లుండీ లేని కబోది మేధావులు



ఒకటా రెండా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలాసీతారామన్ జనవరి 29న లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025-26 ఒక్కటేనా? రకరకాల నివేదికలు దజన్ల కొద్దీ ఉన్నాయి. కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఏమిటో తెలియజెప్తూ.. అవేవీ ఆయన ప్రభుత్వం ప్రకటించినవి కావు. కనుక కళ్లుండి అవి చూడగలిగిన వారికి అది చాలు, వాస్తవాలేమిటో తెలిసేందుకు. కానీ కళ్లుండీ చూడలేని కబోది మేధావులకు మరొక వెయ్యి నివేదికలైనా చాలవు కండ్లు తెరుచుకునేందుకు. కేసీఆర్ అంటే రాజకీయంగా ఎంతమాత్రం సరిపడని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మంత్రులు వివిధాంశాలపై బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలు, ఆర్థిక సర్వేలు, బడ్జెట్ పత్రాలు, వారు గతంలో నడిపిన ప్లానింగ్ కమిషన్, ప్రస్తుతం నిర్వహిస్తున్న నీతి ఆయోగ్‌ల నివేదికలు, రిజర్వ్ బ్యాంకు నివేదికలు, కాగ్ నివేదికలు, అనేక అంతర్జాతీయ అధ్యయనాలు, విశ్వవిద్యాలయాల పరిశోధనలు, చివరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సైతం మింగలేక కక్కలేక తప్పనిసరై పేర్కొన్న గణాంకాలు. ఇలా ఒకటా రెండా బీఆర్ఎస్ ఇంకా పాలిస్తుండినప్పుడు, తర్వాత ఈ రెండేండ్లలో కూడా. అయితేనేమిగాక. దివాంధ మేధావులకు కనిపించవు, చెవులు వినిపించవు. మేధావులకు స్వీయ అధ్యయనాలతో ఏర్పడే అంతర్ దృష్టి కూడా ఉంటుందంటారు. కానీ తెలంగాణలో మేధావులుగా చెలామణి అయ్యే కొందరికి అది అయినా లేదు. పోనీ సొంత అధ్యయనాలు జరిపి పైన పేర్కొన్న నివేదికలు తప్పని నిరూపించరు. కారణం వారికి స్వప్రయోజనాలు, ఆ కారణంగా కలిగే సంకుచిత దృష్టి, వాటినే సమాజ ప్రయోజనాలుగా చూపగల చాతుర్యాలు మాత్రమే ఉంటాయి. దానితో దురుద్దేశాలు ఏర్పడుతాయి. ప్రజల వద్దకు వెళ్లరు. ఆ విషయాలపై వారి అనుభవాలు, ఆలోచనలు ఏమిటో తెలుసుకోరు. వాస్తవాలు తెలుస్తాయేమోన్ననది వారి భయం. కనుక వక్రీకరణలే శర్యణమవుతాయి. ఎంత దూరమో ఎందుకు. ఈ సోకాల్డ్ మేధావులలో పెద్ద సంఖ్య హైదరాబాద్‌లోనే ఉంటారు. ప్రభుత్వం మూసీ పథకం పేరిట వందలాది మంది పేదల చిన్న చిన్న ఇండ్లు, రేకుల షెడ్లను అరాచకంగా కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి కూలగొడుతూ, వారిని ఇంకా ఉడుకుతున్న అన్నపు గిన్నెలు సహా బజార్ల పాలు చేస్తూడ చిన్న పిల్లలను స్కూలు పుస్తకాలైనా తీసుకోకుండా తరిమివేస్తూడ బాధితులలో ఒక వృద్ధురాలు ఆత్మహత్య సైతం చేసుకోగా, ఆ పేదలంతా ప్రస్తుత ప్రభుత్వాన్ని మనమెన్నడూ వినని రీతిలో ఆగ్రహంగా శాపనార్థాలు పెట్టి ప్రశ్నిస్తున్న రోజుల్లో ఈ మేడిపండు మేధావుల్లో ఒక్కరంటే ఒక్కరైనా, ఒక్కటంటే ఒక్కసారానై అటు తొంగిచూశారా ఒక ప్రకటన చేశారా ఇందిరా పార్కు వద్ద ఒక్కరైనా ధర్నాకు కూర్చున్నారా వారిదృష్టిలో అవి పేదల హక్కులు కావు, పౌరహక్కులు కావు.పేదరైతుల ఇండ్లపై అర్ధరాత్రి దాడులు జరిపి, మహిళలను సైతం అవమానించి, వారి భూములను ఎవరో పెట్టుబడిదారుల కంపెనీల కోసం బలవంతంగా ఆక్రమించజూసిన లగచర్ల వంటి ఉదంతాలు అనేకం ఉన్నాయి. అదే ఇంకా కొనసాగుతున్నది. భూములు తీసుకు తీరుతామని మంత్రులు బాహాటంగా ప్రకటిస్తున్నారు. మన మేధావి బృహస్పతులు కొందరు ఆ జిల్లాలవారే. అయినా వారు కండ్లు తెరుచుకోనిది ఎందువల్ల? జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్న చెక్‌డ్యాములను ఇసుకకోసం కొందరు ప్రభుత్వ నేతల అండదండలతో పేల్చివేస్తూ, రైతులు గగ్గోలు పెడుతుండగా, ఈ మేధావి వేషధారులకు అటు వెళ్లిచూద్దామనే ఆలోచన రానిది ఎందువల్ల?ఈ అపర మేధావుల్లో అనేకులు విద్యారంగంలో పనిచేసినవారు, ఇంకా చేస్తున్నవారు. రిటైరయినా లక్షల రూపాయల ప్రాజెక్టులు సంపాదించుతూ, లక్షల రూపాయల పెన్షన్లు వెనుకేసుకుంటున్నవారే. వారికి ఇవేవీ సమస్యలు కావు. కానీ, విద్యారంగ దుస్థితికి ఎంతగానో ఆందోళన చెందుతున్నట్లు నటనలు చేసే వీరు, వరుసగా గురుకుల విద్యార్థులు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు నాసిరకం ఆహారంతో బాధపడుతుండటం సరేసరి.కాగా, అంతకుమించి కలుషితాహారంతో తరచూ ఆస్పత్రుల పాలవుతుండగా కండ్లు తెరువనిది ఎందుకు? ఇంకా సూటిగా అడగాలంటేడ కండ్లు తెరవలేకపోవటంలో రహస్యమేమిటి? ఆ విద్యార్థుల్లో కొందరు ప్రాణాలు కోల్పోయినా వీరికి విద్యారంగ పరిరక్షణ అవసరమని తోచలేదా? విద్యార్థులైన చిన్నపిల్లల ప్రాణాలూ పట్టలేదా రైతాంగం ఎంతెంత గగ్గోలు పెడుతున్నది? రైతు బంధు సమయానికి అందక తిరిగి అప్పులపాలవుతూ, రైతు బీమా పూర్తిగా ఆగిపోయి చిన్నరైతుల కుటుంబాలు వీధినపడుతూ, యూరియా దొరకక పంట ఎర్రబారి రైతులు రాత్రంతా క్యూలల్లో చలివేళ ముసుగుదన్ని పడుకుని, పంట దిగుబడి సగానికి తగ్గుతూ ఇంటిల్లిపాది తిరిగి రోదిస్తున్న పాడుకాలం తిరిగి రాగా, మేధావులు తమ గుడ్డి కండ్లకు గంతలు కూడా కట్టుకున్నారెందుకు? పెన్షన్ల హెచ్చింపు సహా అనేక హామీలు కొడిగట్టి పోతుండగా, గత ప్రభుత్వపు అప్పుల భారమంటూ సాకులు చెప్తున్న ప్రస్తుత ప్రభుత్వానికి వంత పాడటానికి మినహా, అధిక అప్పులనే వాదన పచ్చి అబద్ధమంటూ కేంద్ర సంస్థలు ప్రకటిస్తున్న నివేదికలు ఈ నకిలీ మేధావులకు కనిపించటం లేదు. విషయం ఏమిటంటే, నగరాలలో సుఖంగా బతికే ఈ భద్రలోక మేధావులకు గ్రామీణుల సమస్యలు, వారి కష్ట సుఖాలు, మనోభావాలతో సంబంధంలేదు. తాము నివసించే నగరాలలోని మూసీ తీరపు పేదల వంటివారి జీవితాలు, ఆక్రందనలతో నిమిత్తం లేదు. పొరుగున గల లగచర్ల కంటికి ఆగదు. వీరు సుఖజీవులు. వీరి దృష్టికి వారివేవీ పౌరహక్కులు కావు. వారి దృష్టిలో పౌర హక్కులు వారి ఏసీ భవనాలు, ఏసీ కార్లు, లంచ్ వరకు ఇందిరా పార్క్ ధర్నాలు, ఏసీ హాళ్లలో రొడ్డుకొట్టుడు ఉపన్యాసాలు, మరునాడు పత్రికల్లో ఫొటోల చుట్టూ తిరుగుతుంటాయి. నక్సలైట్ ఉద్యమకాలంలో అంతకుమించి చాలానే చేశారు. కానీ ఆ దశ శంకరన్, కన్నాభిరాన్, బాలగోపాల్‌లతో ముగిసిపోయింది. ఇపుడు మిగిలిందంతా రాజకీయా, పట్టణీ, మేధోవిలాసాలు మాత్రమే. ఆబ్జెక్టివిటీ నుంచి సబ్జెక్టివిటీగా రూపాంతరం చెంది, దానినే ఆబ్జెక్టివిటీగా ప్రదర్శించే మేధో విన్యాసాలు మాత్రమే. అందువల్లనే కాంగ్రెస్ ప్రచార రథాలకు జండాలు ఊపుతారుగాని, అదే అశోక్‌నగర్ చౌరస్తాలో నిరుద్యోగులు నిరాశకు గురై నిరసనలు తెలిపి పోలీసు లాఠీఛార్జిలకు గురైతే అటు పోయి వారికి సంఘీభావం తెలిపేందుకు సాహసించలేరు. ఓట్లను ఆశించి వచ్చిన రాహుల్ గాంధీ మహాశయుడు ఆ నిరుద్యోగులతో వేడి వేడి చాయ్‌లు తాగి, తమను ఆహ్వానిస్తే మురిసిపోయి వెళ్ళి లంచ్ చేసి కీర్తిస్తారు గాని, అదే నాయకుడిని అదే నిరుద్యోగులు 'రావయ్యా..రా, మా ప్రశ్నలకు జవాబు చెప్పు' మని నిలదీస్తే వారితో పాటు గొంతు కలుపలేరు. ఈ ధోరణిపై ప్రశ్నలు ఎదురవుతే నేలచూపులు చూస్తారు, దిక్కులు చూస్తారు, నంగినంగిగా మాట్లాడుతారు, నీళ్లు నములుతారు. అంతే తప్ప ఇప్పటికీ కండ్లు మాత్రం మూసుకునే ఉంటారు. వీరికి ఎంతమాత్రం తీసిపోనివారు కమ్యూనిస్టు నాయకోత్తములు. వారికి ఎవరు సీట్లు బిచ్చమేస్తే వారినే ప్రజోద్ధారకులని కీర్తించి, ఆ బిచ్చం వేయని పాపానికి ఇతరులను ప్రజాద్రోహులంటూ తమ జెండాలోని కొడవళ్లను కిందకు తీసి ఖండిస్తారు. తదుపరి ఎన్నికల్లో తిరిగి ఈ సీట్ల బిచ్చాన్ని బట్టి ఈ పాత్రలు తారుమారవుతుంటాయి. దివాంధ మేధావులకు తీసిపోని ఈ డయలెక్టికల్ అంధులకు కూడా పైన పేర్కొన్న ఏ నివేదికలూ కనిపించవు. అందుకు అనుగుణంగా మూసీ బాధితులు, లగచర్ల రైతులు, చెక్‌డ్యాముల పేల్చివేతలు, గురుకుల విద్యార్థుల వెతలు, దళిత బంధు, రైతు బీమా ఎగవేతలు, రైతు బంధు ఆలస్యాలు, యూరియా ఇక్కట్లు, మహిళలకు కిట్ల నిలిపివేత, వందలాది హామీల ఎగవేత మొదలైనవేవీ దృష్టికి రావు గాక రావు. ఆ విధంగా వీరు కండ్లుండీ కబోదులైన కామ్రేడ్లు. అందువల్ల, అనేకానేక నివేదికలలో తాజాది అయిన ఆర్థిక సర్వే వీరి కండ్లు తెరిపించగలదేమోనని ఆశించి నిరాశ చెందవద్దు.

# స్టార్టప్‌లకు సాయం... ప్రగతికి మార్గం!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మొన్నటి పద్దును యువశక్తి బడ్జెట్‌గా అభివర్ణించారు. వేగంగా అభివృద్ధి సాధించడం, సామర్థ్యాల పెంపు, వికసిత భారత్ సాధనకు సమష్టి కృషి అనే మూడు కర్తవ్యాలు ఈ బడ్జెట్‌కు పునాది అని ఉద్ఘాటించారు. వ్యవస్థాగతమైన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటుతో పరిపాలన, దీర్ఘకాలిక ప్రభుత్వ పెట్టుబడులు మన ఆర్థిక విధానంలో కీలక అంతర్భాగాలని వివరించారు. ఈ విధానం స్టార్టప్‌ల స్థాపన, వృద్ధికి ఉపకరిస్తుంది. స్టార్టప్‌ల సంఖ్యలో భారత్ నేడు ప్రపంచంలో మూడో స్థానం ఆక్రమిస్తోంది. ఇండియాలో నేడు సాధికారంగా గుర్తింపు పొందిన స్టార్టప్‌ల సంఖ్య 1.8 లక్షలకు పైగానే ఉంది. వాటిలో 120 యూనికార్న్ హోదా సాధించాయి. ఫైనాన్స్, ఆరోగ్యం, న్యాయ సేవలు, వాతావరణ మార్పుల నిరోధ, రక్షణ, అంతరిక్ష సాంకేతికతలు తదితరాల్లో భారతీయ స్టార్టప్‌ల కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన స్టార్టప్ ఇండియా, వ్యాపార సౌలభ్య సాధన, జాతీయ, అంతర్జాతీయ వెంచర్ పెట్టుబడుల లభ్యత కార్యక్రమాల వల్ల స్టార్టప్‌లు వేగంగా ముందంజ వేస్తున్నాయి. ఫలితంగా కేంద్ర బడ్జెట్ నుంచి అవి ఏటా మరింత ఆశిస్తున్నాయి. అధిక ఉత్పాదన శక్తి, ఉద్యోగ కల్పన, నవీకరణలతో అభివృద్ధి సాధనకు, అంతర్జాతీయ పోటీలో నెగ్గుకురావడానికీ స్టార్టప్‌లు తోడ్పడతాయి. ఇది సాధ్యపడాలంటే స్టార్టప్‌లు ప్రారంభమైనప్పుడు ప్రభుత్వమిచ్చిన అండదండలు చివరివరకు కొనసాగాల్సి ఉంది. తాజా బడ్జెట్లో తదనుగుణమైన ప్రతిపాదనలు ఉన్నాయి.

ఉపాధి అవకాశాల విస్తరణకు...

గత బడ్జెట్లో రూ.11.2 లక్షల కోట్లుగా ఉన్న పెట్టుబడి వ్యయాన్ని ఈసారి కేంద్రం రూ.12.2 లక్షల కోట్లకు పెంచింది. ఈ నిధులను మౌలిక వసతుల విస్తరణ, రవాణా-బట్వాడా, నెట్‌వర్క్ అనుసంధానత, పట్టణ వసతుల విస్తరణపై ఖర్చుచేస్తారు. అది ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోనూ స్టార్టప్‌ల అభివృద్ధికి ఊతమిస్తుంది. ఈ బడ్జెట్ కృత్రిమ మేధ, సెమీ కండక్టర్లు, హరిత ఇంధనాలు, ఎలక్ట్రానిక్స్, బయోఫార్మా, కర్బనాన్ని గాలి నుంచి ఒడిసిపట్టి భూగర్భంలో నిల్వచేసే పరిజ్ఞానాలకు




ప్రాధాన్యమిస్తోంది. అందువల్ల ఆయా రంగాల్లో స్టార్టప్‌లు చొచ్చుకుపోవడానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. బడ్జెట్‌లో ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0ను ప్రకటించడం, బయోఫార్మా శక్తి రంగానికి రూ.10వేల కోట్లు, ఎలక్ట్రానిక్స్ విడిభాగాల ఉత్పత్తికి దాదాపు రూ.17వేల కోట్లు కేటాయించడం ఈ రంగాలలో స్టార్టప్‌లకు అవకాశాలను పెంచుతుంది. రూ.10వేల కోట్లతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎస్ఎంఈల) అభివృద్ధి నిధి ఏర్పాటు, ఆత్మనిర్భర భారత నిధికి కేటాయింపుల పెంపు వంటివి స్టార్టప్‌లు చిన్న, మధ్యతరహా పరిశ్రమలుగా ఎదగడానికి ఊతమిస్తుంది. తమ వ్యాపారాభివృద్ధి కోసం పూర్తిగా వెంచర్ పెట్టుబడులపై ఆధారపడాల్సిన అగత్యాన్ని తప్పిస్తుంది. బడ్జెట్ కేటాయింపులను సద్వినియోగం చేసుకుని పూర్తి స్థాయి కంపెనీలుగా ఎదిగే స్టార్టప్‌లు ఉపాధి అవకాశాలను విస్తరించి దేశార్థికానికి దన్నుగా నిలుస్తాయి. అయితే, పెద్ద నగరాల్లోనే కాకుండా చిన్న పట్టణాలలోని విద్యా సంస్థల ప్రాంగణాలలో స్టార్టప్‌ల ఏర్పాటుకు ఆర్థికంగా, ఇతరత్రా తోడ్పాటు కావాలి. అంటే నవీకరణలను వికేంద్రీకరించాలి. ఈ ఏటి బడ్జెట్ ఈ దిశగా కేటాయింపులు జరపకపోవడం ఒక లోటు! జీఎస్టీ సరళీకరణ, కార్మిక కోడ్ తదితరాలకు సంబంధించి ఇప్పటికే చేపట్టిన 350 సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో మంత్రి ప్రస్తావించారు. కానీ, తక్కువ సిబ్బంది, అస్థిర ఆదాయం, అధిక వైఫల్యాల రేటుతో ఇబ్బంది పడే కొత్త స్టార్టప్‌లు ఇంకా నియంత్రణ పరంగా కఠిన సవాళ్లనే ఎదుర్కొంటున్నాయి. బాగా నిలదొక్కుకున్న కంపెనీల కోసం రూపొందించిన నియమాలనే వీటికీ వర్తింపజేస్తున్నారు. ఉద్యోగులకు తమ కంపెనీలో వాటాలను తక్కువ ధరకు కొనడానికి వీలు కల్పించే ఈఎస్‌వోపీ పథకంపై పన్నులు, ప్రతిభావంతులకిచ్చే ప్రోత్సాహకాలపై శ్రద్ధ చూపి ఉండాల్సింది. తాజా బడ్జెట్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలకు) ప్రత్యేక రుణాలు, ఆధునిక సాంకేతికతల అన్వయం, క్లస్టర్ల ఏర్పాటు వంటి పలు ప్రోత్సాహకాలను విస్తరించింది. వీటిని స్టార్టప్‌లకూ వర్తింపజేయాలి. నిజానికి అనేక చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్టార్టప్‌లుగానే ప్రారంభమై వృద్ధి చెందాయి. వాటికీ అధిక రుణాలు, ప్రభుత్వ వస్తు, సేవల సేకరణలో ప్రాధాన్యం, అధునాతన టెక్నాలజీల బదిలీ వంటివి చేపట్టాలి. స్టార్టప్‌లు ఎంఎస్ఎంఈలుగా పరిణామం చెందడానికి చేయూతనివ్వాలి. తద్వారా వాటి వైఫల్య ప్రమాదాన్ని తప్పించాలి. అది ఎంఎస్ఎంఈల నవీకరణకూ ఊతమిస్తుంది. కానీ, ఈ మేరకు ప్రత్యేక చర్యలు కొరవడుతున్నాయి.

నవకల్పనలతో వర్ధిల్లాలంటే...

ఏ స్టార్టప్ అయినా నిలదొక్కుకోవాలంటే ఆరంభ స్థాయిలో పెట్టుబడులు, ఇతర వసతులు కల్పించాలి. అవి ఎదిగిన తరవాత స్టాక్ మార్కెట్లో ఐపీవోల ద్వారా కొత్త పెట్టుబడులు సమీకరించే వెసులుబాటు ఉండాలి. విలీనాలు, స్వాధీనాలకు సంబంధించి పెద్ద కంపెనీలకు ఉండే వెసులుబాటు స్టార్టప్‌లకు కల్పించాలి. ఈ ఏటి బడ్జెట్ వాతావరణ మార్పుల నిరోధ కార్యక్రమాలకు, సాంకేతికతలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ రంగంలో స్టార్టప్‌లకూ విస్తృత అవకాశాలు కల్పించాల్సి ఉంది. యువతరం విద్య నుంచి ఉపాధికి పయనించడానికి వీలుగా విశ్వవిద్యాలయ టౌన్‌షిప్‌ల ఏర్పాటు,

# మారిన ఫాస్టాగ్ రూల్స్.. ఈ తప్పు చేశారంటే చాలు మీ డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్.. జాగ్రత్త!



కేంద్ర ప్రభుత్వం ఫాస్టాగ్ నియమాలలో మార్పులు చేస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. కొత్త కొత్త నిబంధనలు అమలు చేస్తోంది. ఒక చిన్న పొరపాటు చేసినా ఏకంగా డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేసే నియమాలను మార్చింది. అలాగే.. దేశ రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం టోల్‌లు, ట్రాఫిక్ నియమాలు, వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ఈ కీలక నియమాలలో చాలా వరకు ఫిబ్రవరి 1, 2026 నుండి అమల్లోకి వస్తాయి. కొత్త నియమాలు ట్రాఫిక్ ఉల్లంఘనలు, టోల్ బకాయిలకు సంబంధించి నియమాలను ప్రభుత్వం మరింత కఠినతరం చేస్తోంది. అయితే అవి ఖీూూఋఝ్త్ర వినియోగదారులకు కొంత ఉపశమనం కూడా ఇస్తాయి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) ప్రకారం, వినియోగదారులకు ఫిబ్రవరి 1, 2026న లేదా ఆ తర్వాత జారీ చేసిన కొత్త ఖీూూఋఝ్త్రం కోసం అవసరం లేదు. ముఖ్యంగా, కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్ వాహనాలకు »»Know your vehicle (KYV)µ' ప్రక్రియ నిలిపివేసింది. అయితే ఇంకో విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం ఇప్పుడు టోల్ బకాయిలపై కఠినమైన వైఖరిని తీసుకుంటోంది. ఒక వాహనం టోల్ ప్లాజా వద్దకు రాగానే ఆటోమేటిక్‌గా ఫాస్టాగ్ నుంచి టోల్ ఛార్జీలు కట్ అవుతాయి. కానీ కొన్ని సందర్భాలలో సాంకేతిక సమస్య తలెత్తి టోల్ ఛార్జీ కట్ కాకుండా పెండింగ్‌లో చూపిస్తుంది. అలాంటి సమయంలో మీరు టోల్ ఛార్జీ బకాయి ఉన్నట్లే. ఈ వివరాలు కూడా ప్రభుత్వ రికార్డులలో నమోదు అవుతాయి. బకాయి ఉన్న సందర్భంలో వాహన యజమానికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేయరు. అంటే మీరు ఎవరికైనా వాహనం అమ్ముతున్నప్పుడు మీకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్‌ను జారీ చేయరని అర్థం. అప్పుడు వాహనం విక్రయించేటప్పుడు ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకు మీ వాహనంపై ఏదైనా బకాయిలు ఉన్నట్లయితే వాటిని క్లియర్ చేయడం ముఖ్యం.చీూజ పొందకపోవడం వాహన యజమానిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అటువంటి పరిస్థితిలో వాహనాన్ని అమ్మడం అసాధ్యం, లేదా వాహనాన్ని వేరే రాష్ట్రంలో నమోదు చేయడం కూడా సాధ్యం కాదు. బకాయి ఉన్న టోల్‌ల కారణంగా వాహనం ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కూడా తిరస్కరించవచ్చు. అలాగే ట్రక్కులకు జాతీయ అనుమతి లభించదు. ప్రభుత్వం చీూజకి సంబంధించిన ఫారం 28ని కూడా సవరించింది. వాహన యజమానులు ఇప్పుడు ఈ ఫారంలో తమ వాహనంపై ఎటువంటి టోల్ చెల్లించాల్సిన అవసరం లేదని స్వయంగా ప్రకటించుకోవాలి. తప్పుడు సమాచారం అందించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. టోల్‌తో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలపై కూడా కఠినమైన చర్యలు అమలు చేస్తోంది. మంత్రిత్వ శాఖ తాజా నోటిఫికేషన్ ప్రకారం, ఒక వాహనదారుడు ఒక సంవత్సరంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే అతని డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయవచ్చు. ఆర్టీవో, ఋూ లకు డ్రైవింగ్ లైసెన్స్‌లను సస్పెండ్ చేసే హక్కు ఉంటుంది.

# మ్యూచువల్ ఫండ్ ఆదాయంపై కీలక మార్పులు.. ఏప్రిల్ నుంచి అమలు!




దీబఎస్త్రవ్ 2026: బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ నియమాన్ని పూర్తిగా తొలగించాలని ప్రతిపాదించింది. కొత్త నియమం ప్రకారం, డివిడెండ్‌లు లేదా మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై ఏదైనా వడ్డీ ఖర్చు తగ్గింపు ఉండదు. ఈ మార్పు పెట్టుబడిదారుల పన్ను భారాన్ని.. మీరు మ్యూచువల్ ఫండ్స్ లేదా షేర్ల నుండి డివిడెండ్ సంపాదిస్తే ఈ వార్త మీకు ముఖ్యమైనది. బడ్జెట్ 2026లో ప్రభుత్వం పన్ను నియమాలలో ఒక పెద్ద మార్పును ప్రతిపాదించింది. ఇప్పుడు వడ్డీ ఖర్చులు డివిడెండ్‌లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై తగ్గింపునకు అర్హత ఉండదు. గతంలో ఈ ఆదాయంపై పరిమిత మినహాయింపు అందుబాటులో ఉండేది. కొత్త నియమం ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వస్తుంది. షేర్లపై లభించే డివిడెండ్ ఆదాయం లేదా మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల నుంచి లభించిన ఆదాయానికి సంబంధించి ఏదైనా వడ్డీ వ్యయంపై పన్ను మినహాయింపును రద్దు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ ఏప్రిల్ నుంచి అమలులోకి రానున్న కొత్త ఆదాయం పన్ను చట్టం 2025లో ఈ మార్పు భాగం కానుంది. ప్రస్తుతం ఈ రెండు ఆదాయాల్లో 20 శాతం వరకు వడ్డీ వ్యయం కింద మినహాయించుకునే వెసులుబాటు ఉంది. తాజా మార్పుతో అప్పు చేసి షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారిపై పన్ను భారం పెరగనుంది. ఈ నియమం రుణాలు తీసుకోవడం ద్వారా మ్యూచువల్ ఫండ్స్, షేర్లను కొనుగోలు చేసే పెట్టుబడిదారులను నేరుగా ప్రభావితం చేస్తుంది.

**ముందు నియమం ఏమిటి?**

ఇప్పటివరకు డివిడెండ్ లేదా మ్యూచువల్ ఫండ్ ఆదాయంపై వడ్డీ ఖర్చులను ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 93 కింద మినహాయించేవారు. ఈ తగ్గింపు మొత్తం ఆదాయంలో కొంత భాగానికి పరిమితం చేశారు. ఒక పెట్టుబడిదారుడు వడ్డీ చెల్లించడం ద్వారా డబ్బు తీసుకొని డివిడెండ్‌లను పొందినట్లయితే వారు పాక్షిక మినహాయింపును పొందవచ్చు. ఇది పన్ను భారాన్ని కొంతవరకు తగ్గించింది. పాత నిబంధనల ప్రకారం, డివిడెండ్ లేదా మ్యూచువల్ ఫండ్ ఆదాయంలో 20% వరకు వడ్డీ ఖర్చు తగ్గింపులు అందుబాటులో ఉండేవి. ఉదాహరణకు ఎవరైనా రనూ.100,000 డివిడెండ్ పొంది వడ్డీ ఖర్చు రూ.25,000 ఉంటే, రూ.20,000 వరకు తగ్గింపు అనుమతి ఉండేది.

**బడ్జెట్ 2026 లో ఏం మారింది:**

2026 బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ నియమాన్ని పూర్తిగా తొలగించాలని ప్రతిపాదించింది. కొత్త నియమం ప్రకారం, డివిడెండ్‌లు లేదా మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై ఏదైనా వడ్డీ ఖర్చు తగ్గింపు ఉండదు. ఈ మార్పు పెట్టుబడిదారుల పన్ను భారాన్ని పెంచుతుంది. ఇది ముఖ్యంగా రుణాలతో పెట్టుబడి పెట్టే వారిపై ప్రభావం చూపుతుంది. వారు ఇప్పుడు డివిడెండ్‌లు లేదా మ్యూచువల్ ఫండ్ ఆదాయంపై పూర్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. దీని కోసం వారి పన్ను ప్రణాళిక వ్యూహాలలో కూడా మార్పులు అవసరం.

# వెండి ధర రూ.2 లక్షలలోపు దిగి రానుందా? నిపుణులు ఏమంటున్నారు?




వెండి ధరలు భారీగా పతనం అవుతున్నాయి. రికార్డు స్థాయిలో పడిపోతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి గరిష్టాన్ని తాకింది. కేవలం నాలుగు రోజుల్లోనే వెండి ధరలు భారీ స్థాయిలో దిగి వచ్చాయి. ఏకంగా రూ.46 శాతం వరకు.. జనవరి 29న దేశ ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి గరిష్టాన్ని తాకింది. మధ్యాహ్నం నాటికి, వెండి ధరలు రూ.4.20 లక్షల రికార్డు స్థాయికి చేరుకున్నాయి. కానీ కేవలం 70 నుండి 80 గంటల్లోనే వెండి ధరలు తగ్గుముఖం పట్టింది. నాలుగు రోజుల్లోనే వెండి ధరలు ఇప్పటికే 46 శాతం తగ్గాయి. ఈ తగ్గుదల 1980లో అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధరలు నాటకీయంగా కుప్పకూలిన రికార్డును అధిగమించింది. అప్పుడు వెండి ధరలు కేవలం ఐదు నెలల్లో గరిష్ఠ స్థాయి నుండి 70% పడిపోయాయి. కొన్ని రోజుల్లోనే అవి 46% కంటే ఎక్కువ తగ్గాయి. 1980లో ఇంత తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే వెండి ధరలు ఇంకా ఎంత వరకు తగ్గుతాయని. 1980లో లాగా వెండి ధరలు 70% తగ్గుదల ఉంటుందా? అలా జరిగితే వెండి ధరలు రూ.1.25 లక్షలకు తగ్గే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అసంభవం. వెండి ధరలు రూ.2 లక్షల కంటే తక్కువగా తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటి ప్రధాన కారణం బంగారం-వెండి నిష్పత్తి పెరుగుదల. రెండవది వడ్డీ రేట్లను తగ్గించడంలో ఫెడరల్ రిజర్వ్ వైఫల్యం. వడ్డీ రేటు తగ్గింపు కోసం సాధారణ ప్రజలు చాలా కాలం వేచి ఉండాల్సి రావచ్చని ఫెడరల్ రిజర్వ్ సమావేశం సూచించింది. డాలర్ ఇండెక్స్ పెరుగుదల కూడా ఒక ముఖ్యమైన అంశం. భౌగోళిక-ఆర్థిక ఉద్రిక్తతల సడలింపు కూడా ఒక ముఖ్యమైన అంశం. రాబోయే కొద్ది రోజుల్లో వెండి ధరలు ఏ స్థాయికి చేరుకుంటాయో తెలుసుకుందాం.

**వెండి దాని గరిష్ట స్థాయి నుండి 46% పడిపోయింది:**

సోమవారం వెండి ధరలు దేశ ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠ స్థాయి నుండి 46 శాతానికి పైగా తగ్గాయి. డేటా ప్రకారం, జనవరి 29న వెండి ధరలు కిలోగ్రాముకు రూ.4.20 లక్షలను దాటాయి. అప్పటి నుండి వెండి ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో వెండి ధరలు రూ.2,25,805 కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంటే వెండి ధరలు నాలుగు రోజుల్లోపు 46 శాతానికి పైగా తగ్గాయి. 1980 నుండి వెండి ధరల్లో ఇంతటి తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదని నిపుణులు చెబుతున్నారు.

**70 నుంచి 80 గంటల్లో వెండి దాదాపు రూ.2 లక్షలు తగ్గింది:**

గత 70 నుండి 80 గంటల్లో వెండి ధర సుమారు రూ.2 లక్షలు తగ్గింది. వెండి ధరలు రూ.4.20 లక్షలకు చేరుకుని ఇప్పుడు రూ.2.25 లక్షల చుట్టూ ఉన్నాయి. అంటే వెండి ధరలు రూ.1.94 లక్షలు తగ్గాయి. అంటే గరిష్ట స్థాయికి చేరుకున్నప్పటి నుండి వెండి ధరలు ప్రతి గంటకు రూ.2,400 తగ్గాయి. ఇది వెండి పెట్టుబడిదారులను మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను కూడా ఆశ్చర్యపరుస్తుంది. రాబోయే రోజుల్లో వెండి ధరలు మరింత తగ్గుదల చూడవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

**వెండి ప్రస్తుత స్థితి ఏమిటి?**

మధ్యాహ్నం 1:45 గంటలకు వెండి ధరలు తగ్గుతున్నాయి. డేటా ప్రకారం రూ.32,342 తగ్గుదల తర్వాత ధర రూ.2,35,339కి చేరుకుంది. ఉదయం వెండి ధరలు రూ.2,67,501 వద్ద ప్రారంభమయ్యాయి. ఆదివారం ప్రత్యేక ట్రేడింగ్ సమయంలో ధర రూ.2,65,652 వద్ద ముగిసింది. వెండి ధరలు తగ్గుతూనే ఉంటాయని, ధరలు రూ.2 లక్షల కంటే దిగువన రావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వెండి ధర రూ.2 లక్షల దిగువకు తగ్గుతుందా?**

మంగళవారం వెండి ధరలు రూ.25,000 తగ్గితే, ధరలు రూ.2 లక్షల కంటే తక్కువగా పడిపోవచ్చు. వెండి ధరల్లో ఈ తగ్గుదల గత 50 ఏళ్లలో నమోదైన రికార్డులను బద్దలు కొట్టవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# ఓ సామాన్య వ్యక్తి రూ. 50 లక్షల ఇంటిని కొనడం సాధ్యమేనా.? అసలు ఎంత జీతం సంపాదించాలంటే



సామాన్య వ్యక్తికి రూ. 50 లక్షల ఇల్లు కొనడం సవాలు. ఈఎంఐ కచ్చితంగా జీతంలో 30 శాతం మించకూడదు. మరి అసలు ఎంత జీతం ఉంటే.. మనం రిలాక్స్‌గా ఇల్లు కొనుగోలు చేయగలం. ఆ విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందామా.. ఓ సారి లుక్కేయండి మరి. సాధారణంగా ఓ సామాన్య వ్యక్తికి ఇల్లు కొనడం అనేది తన జీవితకాలం కల. ఆ కలను నెరవేర్చుకునేందుకు కొందరు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. ఒకవేళ ఓ వ్యక్తి రూ. 80 వేలు ప్రతీ నెలా సంపాదిస్తుంటే.. అతడు రూ. 50 లక్షల ఇల్లు కొనుగోలు చేయగలడా.? హోం లోన్ ఈఎంఐ అనేది కచ్చితంగా జీతంలో 30 శాతం మించకూడదు. రూ. 40 లక్షల గృహ రుణానికి(రూ.50 లక్షల ఇంటిపై రూ. 10 లక్షల డౌన్‌పేమెంట్ తర్వాత) సుమారు రూ. 30,000 నుంచి రూ. 35,000 వరకు ఈఎంఐ అవుతుంది. మరి ఇంతటి మొత్తాన్ని మనం హ్యాపీగా భరించాలంటే కచ్చితంగా నెల జీతం రూ. 1.20 లక్షలు ఉండాలి. రూ. 80 వేలు జీతం ఉన్న వ్యక్తి.. ఇంతటి స్థాయిలో ఇల్లు కొనాలంటే.. ఆర్థిక ఒత్తిడి తప్పదు. ఇంటిని కొనుగోలు చేయాలనే తొందరలో లోన్స్ తీసుకోవద్దని.. 25 నుంచి 30 సంవత్సరాల పాటు రుణ భారం మోయడం కష్టంతో కూడుకున్న పని అని బిజినెస్ నిపుణులు అంటున్నారు. దీనికి బదులుగా పాసివ్ ఇన్‌కమ్‌పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఉదాహరణకు, రూ. 50 లక్షలను 1 శాతం వడ్డీకి పెట్టుబడి పెడితే నెలకు రూ. 50,000 పాసివ్ ఇన్‌కమ్ వస్తుంది. ఈ ఆదాయం ఇంటి ఈఎంఐ లేదా అద్దెను సులభంగా కవర్ చేస్తుంది. ఉద్యోగం కోల్పోయినా ఆర్థిక భద్రతను అందిస్తుంది. మొదటిగా ఎస్ఐపీలు స్టార్ట్ చేస్తే మంచిదని అంటున్నారు.

# రైతులకు అలర్ట్.. పీఎం కిసాన్ 22వ విడత వచ్చేది అప్పుడేనా..?



కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో పీఎం కిసాన్ స్కీమ్ ఒకటి. ఇప్పటి వరకు రైతులు 21వ విడత డబ్బులు అందుకున్నారు. ఇప్పుడు 22వ విడత రావాల్సి ఉంది.. దేశంలోని రైతులను ఆర్థికంగా సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులు సాయం పొందుతున్నారు. ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులు సంవత్సరానికి రూ.6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి సహాయం అందుకుంటున్నారు. దీనిని మూడు సమాన వాయిదాలలో రైతు ఖాతాల్లో జమ చేస్తోంది కేంద్రం రూ.2 వేల చొప్పున జమ చేస్తోంది. ఇప్పటివరకు మొత్తం 21 వాయిదాలు విడుదల అయ్యాయి. ఇప్పుడు 22వ విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే 22వ విడత ఫిబ్రవరి నెల చివరలో వచ్చే అవకాశం ఉందని సమాచారం. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. నివేదిక ద్వారా అందుతున్న సమాచారం మాత్రమే. అయితే కేంద్రం ఎప్పుడు కూడా ముందస్తుగా ప్రకటన చేయలేదు. అయితే ఈ డబ్బులు అందాలంటే మీ కేవైసీ వివరాలను అప్‌డేట్ చేసి ఉండటం చాలా ముఖ్యం. లేకుంటే మీ వాయిదా నిలిచిపోయే అవకాశం ఉందని గుర్తించుకోండి. మీరు మీ ఇంటి నుండే కిసాన్ యోజన కింద మీ స్థితిని తనిఖీ చేయవచ్చు. దీని కోసం ముందుగా అధికారిక వెబ్‌సైట్ జూఎఎఅయిఅ.స్త్రశీజ.అఅ ని ఓపెన్ చేయండి. హోమ్ పేజీలో “ఖఅశీష్‌శీబతీ శ్ఛ్‌బం”ను ఎంపికపై క్లిక్ చేయండి. ఇక్కడ మీరు మీ రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేయాలి. మీకు మీ రిజిస్ట్రేషన్ నంబర్ గుర్తులేకపోతే, “మీ రిజిస్ట్రేషన్ నంబర్ తెలుసుకోండి” అనే ఆప్షన్‌పై క్లిక్ చేయడం ద్వారా మీ మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌ను ఉపయోగించి మీరు దానిని కనుగొనవచ్చు. తరువాత స్క్రీన్‌పై క్యాప్చా కోడ్‌ను నమోదు చేసి వివరాలను పొందండిపై క్లిక్ చేయండి. కొన్ని సెకన్లలో మీరు పూర్తి సమాచారాన్ని అందుకుంటారు. ఇది మీ ప్రొఫైల్ అప్‌డేట్ అయ్యిందా? లేదా, మీ తదుపరి వాయిదాను స్వీకరించడంలో మీకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని నిర్ణయించడంలో మీకు సహాయపడుతుంది. ఇప్పుడు రైతులు 22వ విడతపై దృష్టి సారించారు. వాయిదా విడుదలయ్యే ముందు మీ రికార్డులు పూర్తిగా ఖచ్చితమైనవని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. కొన్నిసార్లు ఒక చిన్న పొరపాటు కూడా మీ డబ్బును అందుకోవడంలో ఆలస్యం కావచ్చు.

## బంగారం ధరలపై షాకింగ్ న్యూస్..

# ఇదే గోల్డెన్ ఛాన్స్.. మిస్సవ్వకండి



బంగారం, వెండి ధరల పెరుగుదలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. ధరలు ఉన్నట్లుండి క్రాష్ అవుతున్నాయి. కొద్దిరోజులుగా పసిడి ధరలు భారీగా పతనమవుతున్నాయి. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో ఇదే బాట పడతాయా.. లేదా మళ్లీ పెరుగుతాయా అనే కన్‌ఫ్యూజన్ అందరిలోనూ నెలకొంది. బంగారం, వెండి ధరలు క్రాష్ అవుతున్నాయి. రోజురోజుకి పడిపోతున్నాయి. మొన్నటివరకు ధరలు భారీగా పెరగ్గా.. గత మూడు రోజులుగా భారీగా డౌన్ అవుతున్నాయి. కేంద్ర బడ్జెట్‌తో పాటు అంతర్జాతీయ పరిస్థితులు బంగారం ధరల పెరుగుదలకు బ్రేక్ పడటానికి కారణాలుగా తెలుస్తున్నాయి. బడ్జెట్ ప్రకటన క్రమంలో షేర్ మార్కెట్లు కుప్పకూలగా.. పసిడి ధరలు కూడా పతనమవుతున్నాయి. బడ్జెట్ ప్రకటన తర్వాత గోల్డ్, సిల్వర్ ధరలు మరింతగా దిగజారిపోతున్నాయి. బంగారం ధరల్లో ఊహించని మార్పులతో అందరిలోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. నష్టపోకుండా ఉండేందుకు కొంతమంది ఇన్వెస్టర్లు బంగారాన్ని విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో బంగారం ధరల పతనంపై ప్రముఖ ఇన్వెస్టర్, రిచ్ డాడ్ పూర్ డాడ్ బుక్ రచయిత రాబర్ట్ కియోసాకి కీలక వ్యాఖ్యలు చేశారు.

**నేను కొనుగోలు చేస్తున్నా**

“ధరలు తగ్గినప్పుడే బంగారం, వెండి కొనుగోలు చేయాలి. ధరలు పెరిగినప్పుడు లాభాలు వస్తాయి. నేను బంగారం, సిల్వర్, బిట్ కాయిన్ కొనడానికి సిద్దంగా ఉన్నా. మీరు ఏం చేయబోతున్నారు” అంటూ కియోసాకి చేసిన ట్వీట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ సందర్భంగా ధనికులు, పేదల ఆలోచనలు వేర్వేరుగా ఎలా ఉంటాయనేది ఆయన వివరించారు. పేదలు ధరలు పడిపోయినప్పుడు భయంతో అమ్మేసుకుంటారని, కానీ ధనికులు ఇప్పుడు కొనుగోలు చేసి ధరలు పెరిగిన తర్వాత లాభపడతారని వ్యాఖ్యానించారు. ధనికులు నష్టాల్లో లాభాలను చూస్తారని, పేదలు భయాన్ని చూస్తారని తెలిపారు. మార్కెట్ పెరిగినప్పుడు కొనడం కాదని, తక్కువగా ఉన్నప్పుడు ధైర్యంతో కొనుగోలు చేయడం మంచి ఆలోచన అని సూచించారు. మన ఆలోచనలు మారితేనే మన భవిష్యత్ మారుతుందని రాబర్ట్ కియోసాకి పేర్కొన్నారు.

**ఇదే గొప్ప ఛాన్స్**

భవిష్యత్తులో పెరిగే ఆస్తులను అంచనా వేసి ధనవంతులు కొనుగోలు చేస్తారని, మధ్యలో క్రాష్ అయినా భయపడరని కియోసాకి తెలిపారు. తెలివిగా పెట్టుబడులు పెట్టి దీర్ఘకాలంలో లాభాలు పొందుతారన్నారు. బంగారం, వెండి ధరలు పడిపోవడం కూడా అలాంటిదేనని అభిప్రాయపడ్డారు. కొంతమందికి ఇది నష్టమైనా, మరికొంతమందికి ఇది గొప్ప ఛాన్స్ అని రాబర్ట్ కియోసాకి తన ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా కియోసాకి ఇన్వెస్ట్‌మెంట్స్‌కు సంబంధించి ట్విట్టర్‌లో తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఉంటారు. బంగారం ధరలు, డాలర్ బలహీనపడటం వంటి వాటిపై ఎప్పటిప్పుడు తన అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. భవిష్యత్తులో పసిడి ధరలు మరింత పెరుగుతాయంటూ ఆయన చెబుతూ వస్తోన్నారు. తాను బంగారం, వెండిపై మరిన్ని పెట్టుబడులు పెడుతున్నట్లు చెబుతున్నారు. వీటిపై పెట్టుబడులు పెట్టాలని సూచిస్తూ వస్తున్నారు. దీంతో రాబర్ట్ కియోసాకి సూచనలను చాలామంది పాటిస్తున్నారు. ఆయన చేసే ట్వీట్లను అందరూ ఫాలో అవుతూ పెట్టుబడి సలహాలు పొందుతున్నారు.

## కేవలం రూ.300కే గ్యాస్ సిలిండర్..

# ఈ ఒక్క పని చేస్తే చాలు.. అందరూ పొందే అవకాశం



ప్రముఖ ఆయిల్ కంపెనీ బీపీసీఎల్ కొత్త తరహా గ్యాస్ సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చింది. ఈ ప్లాస్టిక్ సిలిండర్ల బరువు చాలా తక్కువగా ఉంటుంది. ప్రస్తుతం గోవాలో వీటిని లాంచ్ చేయగా.. త్వరలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరుతో పాటు దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానుంది. గ్యాస్ సిలిండర్ల రూపం భవిష్యత్తులో పూర్తిగా మారనుంది. ఇప్పటివరకు ఎల్పీజీ సిలిండర్లు అనగానే ఎరుపు రంగులో ఉండే ఇనుముతో తయారుచేసినవే మనకు గుర్తొచ్చాయి. పాతపడిపోయి, తప్పుబట్టి, మట్టి కొట్టుకుపోయి పోయి కనిపిస్తున్నాయి. ఇనుముతో తయారుచేసినవి కావడంతో ఈ గ్యాస్ సిలిండర్లు బాగా బరువుగా ఉంటాయి. వీటిని పక్కకి కదిలించాలన్నా లేదా పైకి ఎత్తి పట్టుకోవాలన్నా బరువుగా ఉండటం వల్ల కష్టమవుతుంది. కానీ గ్యాస్ సిలిండర్ల రూపంలో సరికొత్త విప్లవం త్వరలో రాబోతుంది. ఇక నుంచి అత్యంత తేలికగా ఉండే గ్యాస్ సిలిండర్లు రాబోతున్నాయి. అతి తక్కువ బరువు ఉండటంతో పాటు లుక్‌లో ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిని మోడ్రన్ గ్యాస్ సిలిండర్లుగా పిలుస్తున్నారు.

**కంపోజిట్ ప్లాస్టిక్ సిలిండర్**

మార్కెట్లోకి కొత్త సిలిండర్లు వచ్చేశాయి. హై డెన్సిటీ పాలిథిలిన్ అ్టనే మోడ్రన్ మెటిరియల్‌తో తయారుచేసిన కొత్త రకం సిలిండర్లను ప్రముఖ గ్యాస్ సరఫరా సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రవేశపెట్టింది. భారత్ గ్యాస్ లైట్ పేరుతో వీటిని మార్కెట్లోకి లాంచ్ చేసింది. ఇవి గ్యాస్ ఫుల్‌గా నింపినా చాలా తక్కువ బరువుతో ఉంటాయి. గ్యాస్ నిండుగా నింపినా సరే ఈ సిలిండర్ బరువు కేవలం 15.9 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇనుప సిలిండర్లతో పోలిస్తే వీటి బరువు సగానికి సగం తగ్గిపోతుంది. అలాగే గ్యాస్ సేఫ్టీ పరంగా ఇందులో అనేక ఫీచర్లు ఉన్నాయి. గ్యాస్ లీకైనా వెంటనే పేలిపోయే అవకాశం తక్కువగా ఉంటుంది. ఈ గ్యాస్ సిలిండర్ నెమ్మదిగా లీక్ అవ్వడం వల్ల ప్రెజర్ ఎక్కువగా ఉండదు.


**కేవలం రూ.300కే కొత్త సిలిండర్**

పాత ఇనుప గ్యాస్ సిలిండర్లు 80 కిలోల ప్రెజర్ తట్టుకుంటాయి. కానీ ఈ కొత్త సిలిండర్లు 120 కిలోల ప్రెజర్ వరకు తట్టుకుంటాయి. ఇక సిలిండర్లు బ్లూ, ఎల్లో కలర్ రంగుల్లో ఉంటాయి. ఇక ఇందులో మరో మరోక ప్రత్యేకత ఏంటి అంటే.. గ్యాస్ లెవల్ ఎంత ఉందో సులువుగా చూసుకోవచ్చు. ఈ సిలిండర్‌కు ఒక కిటికీ లాంటిది ఉంటుంది. దాని నుంచి గ్యాస్ లెవల్ చెక్ చేసుకోవచ్చు. ఇక ఇనుప సిలిండర్లు వెంటనే తప్పు పట్టి పోతాయి. కానీ ఇవి ప్లాస్టిక్‌తో తయారు చేసినవి కావడంతో మరకలు, తుప్పు వంటి సమస్య ఉండనే ఉండదు. ఈ కొత్త సిలిండర్ అసలు ధర రూ.3,350గా ఉంది. ఈ కొత్తది తీసుకోవాలంటే కేవలం రూ.300 మాత్రమే బీపీసీఎల్ వసూలు చేస్తోంది.

## కిలోమీటర్ దూరంలో ఉన్న అక్షరాలను

# కూడా చదవొచ్చు..! మరో సాంకేతిక అద్భుతం!!

**చైనీస్ సైంటిస్టులు డెవలప్‌చేసిన సరికొత్త లేజర్ డివైజ్1 మిల్లీమీటర్ వెడల్పు గల లెటర్స్‌ను సైతం1.36 కిలోమీటర్ల దూరం నుంచి సులభంగా చదవగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.**



రంగు రంగుల కాంతి తరంగాలను ప్రసరింప జేసే లేజర్స్.. దాని సాంకేతికత గురించి మీకు తెలిసే ఉంటుంది. కానీ దూరాన ఉన్న అక్షరాలను సైతం క్షుణ్ణంగా చదవగలిగే సామర్థ్యంగల టెక్నాలజీ గురించి మీరెప్పుడైనా విన్నారా ఇంతకాలమైతే లేదు. కానీ చైనాలోని యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఖుూజ)కి చెందిన శాస్త్రవేత్తలు దీనిని అభివృద్ధి చేశారు. దీనిని 'లేజర్ ఇంటెన్సిటీ ఇంటర్‌ఫెరోమెట్రీ డివైజ్' అని పిలుస్తున్నారు. ఇంతకీ దీనిని ఎలా డెవలప్ చేశారు? దీనివల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. చైనీస్ సైంటిస్టులు డెవలప్‌చేసిన సరికొత్త లేజర్ డివైజ్1 మిల్లీమీటర్ వెడల్పు గల లెటర్స్‌ను సైతం1.36 కిలోమీటర్ల దూరం నుంచి సులభంగా చదవగల సామర్థ్యం కలిగి ఉంది. అంటే ఈ పరికరం లేజర్ బీమ్స్, స్కాటర్డ్ లైట్ అండ్ అల్గారిథమ్ సాయంతో ఆ చిన్న లెటర్స్‌ను గుర్తించి, ఇమేజ్‌గా రీకన్‌స్ట్రక్ట్ చేసి, దానిని ఉపయోగించే వారికి స్పష్టంగా చూపిస్తుంది. ఇది ల్యాబ్ కండిషన్స్‌లో మాత్రమే కాకుండా, బిజీ సిటీ ఎన్విరాన్‌మెంట్‌లో కూడా పనిచేస్తుంది. కాబట్టి సర్వైలెన్స్ అండ్ రిమోట్ సెన్సింగ్ రంగాలను మార్చివేసే అవకాశం ఉంది. ఇక దీని పనితీరు విషయానికి వస్తే ఈ డివైజ్ 'యాక్టివ్ ఇంటెన్సిటీ ఇంటర్‌ఫెరోమెట్రీ' అనే టెక్నిక్‌ను ఉపయోగిస్తుంది. ఇక్కడ సూపర్-క్లియర్ లెన్సెస్‌పై ఆధారపడకుండా, మల్టిపుల్ లేజర్ బీమ్స్‌ను ప్సూడోథర్మల్ ఇల్యూమినేషన్‌తో టార్గెట్‌పై ప్రకాశిస్తుంది. రెండు సెపరేట్ టెలిస్కోప్స్ స్కాటర్డ్ లైట్‌ను కలెక్ట్ చేసి, అధునాతన అల్గారిథమ్ ద్వారా ఇమేజ్‌ను రీకన్‌స్ట్రక్ట్ చేస్తుంది. దీంతో సింగిల్ టెలిస్కోప్ కంటే ఎక్కువ డీటెయిల్ పొందుతుంది.


ప్రయోజనాలు :

శాస్త్రవేత్తలు డెవలప్ చేసిన 'లేజర్ ఇంటెన్సిటీ ఇంటర్‌ఫెరోమెట్రీ డివైజ్'తో ఒక కిలోమీటర్‌కి పైగా దూరంలో కూడా మిల్లీమీటర్ స్కేల్ (1-3 ఎఎ) ఆబ్జెక్ట్స్ లేదా టెక్స్ట్‌ను స్పష్టంగా చదవడం/చూడటం సాధ్యమవుతుంది. సాధారణ టెలిస్కోప్ లేదా కెమెరాలకు ఇది అసాధ్యం. సర్వైలెన్స్ అండ్ సెక్యూరిటీ అప్లికేషన్స్ వల్ల దూరంలో ఉన్న టార్గెట్‌లను అంటే.. వ్యక్తులు, వాహనాలు, సైన్స్ బోర్డులు, లేదా డాక్యుమెంట్లను హై-రిజల్యూషన్‌తో మానిటర్ చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది స్పై ఆపరేషన్స్, బోర్డర్ సెక్యూరిటీ, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌లలో విప్లవాత్మక మార్పు తీసుకురాగలదు. కిలోమీటర్ దూరంలోని చిన్న ఆబ్జెక్ట్స్‌ను గుర్తించడం, వాటి డీటెయిల్స్ తెలుసుకోవడం సాధ్యమవుతుంది. పైగా ఇది స్పేస్ సేఫ్టీ అండ్ శాటిలైట్ ఆపరేషన్స్‌కు చాలా ఉపయోగకరం. దూరంలో ఉన్న పురాతన శిలాశాసనాలు, గుడిగోడలపై రాసిన టెక్స్ట్ లేదా డీటెయిల్డ్ కార్వింగ్స్‌ను దగ్గరకు వెళ్లకుండానే స్పష్టంగా చూడటం, డాక్యుమెంట్ చేయడం సాధ్యమవుతుంది. ఇది ఆర్కియాలజిస్టులకు సేఫ్ అండ్ ఎఫిషియెంట్ టూల్‌గా పనిచేస్తుంది. జంతువులను దూరం నుంచి గుర్తించడం, వాటి బిహేవియర్ లేదా ట్యాగ్‌లు/మార్కింగ్స్ చదవడం కూడా సులభం అవుతుంది. వాతావరణ పరిస్థితులను.. దూరపు ప్రాంతాలను గుర్తించడం, గమనించడం, అంచనా వేయడం, అధ్యయనం చేయడం సాధ్యం అవుతుంది. బిజీ సిటీ లేదా ఔట్‌డోర్ ఎన్విరాన్‌మెంట్‌లో కూడా పనిచేస్తుంది. అయితే ఇది ల్యాబ్ ప్రోటోటైప్ మాత్రమే. అంటే ఇంకా పరిశోధన దశలోనే ఉంది. సాధారణ ప్రజలు లేదా మార్కెట్లో కమర్షియల్‌గా అందుబాటులో లేదు. భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు.

## 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు ఇక మహర్దశ..

# ఆర్థిక మంత్రి ఆసక్తికరమైన ట్వీట్

**భారత్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు ఇక మహర్దశ అంటూ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు.**




భారత్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు ఇక మహర్దశ అంటూ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. అందులో " భారతదేశ తయారీ రంగానికి, ఎగుమతిదారులకు ఇది ఒక చారిత్రాత్మకమైన రోజు అని తెలిపారు. "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన విజయవంతమైన చర్చల ఫలితంగా ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.

ఆర్థిక మంత్రి ప్రశంసలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన చర్చలు సఫలం కావడం, సుంకాలు తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించిన పరిణామంపై ఆర్థిక మంత్రి స్పందిస్తూ.. ఇది భారతీయ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో గొప్ప అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ, ప్రెసిడెంట్ ట్రంప్‌ల సమర్థవంతమైన నాయకత్వం వల్లే ఈ అసాధ్యమైన ఒప్పందం సాధ్యమైందని ఆమె కొనియాడారు. ఈ నిర్ణయం ద్వారా ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత ఎగుమతులకు ప్రయోజనాలు

ప్రస్తుతం అమెరికా విధిస్తున్న సుంకాలు 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గడం వల్ల భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, ఐటీ పరికరాలు, ఇతర కీలక ఉత్పత్తుల ధరలు అమెరికా మార్కెట్‌లో తగ్గుతాయి. దీనివల్ల పొరుగు దేశాలైన చైనా (34%), బంగ్లాదేశ్ (20%), పాకిస్థాన్ (19%) లతో పోలిస్తే భారతీయ వస్తువులకు మార్కెట్‌లో అధిక పోటీతత్వం లభిస్తుంది.

ద్వైపాక్షిక సంబంధాల్లో మైలురాయి

కేవలం వాణిజ్య పరంగానే కాకుండా, వ్యూహాత్మకంగా కూడా ఈ ఒప్పందం అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. రష్యా నుండి చమురు కొనుగోళ్ల నిలిపివేత, అమెరికా నుంచి ఇంధన దిగుమతుల పెంపు వంటి అంశాలతో ముడిపడి ఉన్న ఈ డీల్, భవిష్యత్తులో భారత్-అమెరికా బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సుంకాల తగ్గింపు తక్షణమే అమల్లోకి రానుండటంతో భారతీయ వాణిజ్య వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌పై కేంద్రం వివరణ

## అమెరికాతో ట్రేడ్ డీల్‌పై కేంద్రం వివరణ ఇచ్చింది.



మేరకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. 'అమెరికాతో చారిత్రాత్మక వాణిజ్యం ఒప్పందం కుదిరింది. ఈ డీల్‌తో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టం కాబోతోంది. ఈ ట్రేడ్ డీల్‌పై ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మొద్దు. కావాలనే కుట్రపూరితంగా ట్రేడ్ డీల్‌పై రాహుల్ గాంధీ విషం చిమ్ముతున్నారు. దీనిని ప్రజలంతా గమనించాలి' అని పీయూష్ గోయల్ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, ఈ వాణిజ్య ఒప్పందంతో దీంతో ఇకపై భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలను 18 శాతానికి తగ్గాయి. దీనికి కారణం భారత్‌లోని అమెరికా రాయబారిగా పని చేస్తున్న సెర్గియో గోర్ అని తెలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య బంధాన్ని మరోస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేసినట్లు సమాచారం. కొంతకాలం క్రితం ట్రంప్ టారిఫ్‌లు, ఆయన చేసిన ప్రకటనలు రెండు దేశాల సంబంధాల్లో ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఆయన చొరవ తీసుకుని.. రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చినట్లు తెలుస్తోంది.

# లక్షణాల్లేకుండానే కబళించే "ఊపిరితిత్తుల వ్యాధులు" - ఆస్తమా ఎలా వస్తుందో తెలుసా

**జీవనశైలి మార్పులు, ఆహార అలవాట్లలో మార్పులు అనివార్యం - నిపుణులు ఏమంటున్నారో మీ కోసం!**



నీరు, ఆహారం లేకుండా కొద్దిరోజులు బతకొచ్చేమో! కానీ, శ్వాస తీసుకోకుండా ఒక్క క్షణమైనా ఉండలేం. మనం పుట్టినప్పటి నుంచి ఊపిరితిత్తులు ఈ పనిలోనే నిమగ్నమవుతాయి. శరీరంలోని అన్ని కణాలు, కణాజాలాలకు రక్తం ద్వారా ఆక్సిజన్ అందిస్తాయి. అంతేకాదు, కణాలు ఆక్సిజన్ ను వాడుకున్నాక వాటి నుంచి పుట్టుకొచ్చే కార్బన్ డయాక్సైడ్ వంటి వాయువులను బయటకు పోయేలా చేసేవీ ఊపిరితిత్తులే. శరీరంలో ఇంతటి ముఖ్యమైన అవయవానికి జీవనశైలి, ఆహారపు అలవాట్లుతో పాటు వాతావరణ కాలుష్యం దెబ్బతీస్తుంది. ఈ క్రమంలో లంగ్స్ కు ప్రధానంగా వచ్చే సమస్యలు? ఇన్ని అవరోధాలు దాటి అవి ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం!

గుల్లవుతున్న యువత ఊపిరితిత్తులు :

దేశ వ్యాప్తంగా ఏటా 81,700 కేసులతో యువతను లంగ్ క్యాన్సర్ కబళిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొన్ని ఊపిరితిత్తుల వ్యాధులు ప్రారంభ దశలో ఎటువంటి స్పష్టమైన లక్షణాలను చూపవు. అందుకే వీటిని 'సైలెంట్ కిల్లర్స్' అంటారు. ఒకప్పుడు వృద్ధులకు వచ్చేవిగా మాత్రమే భావించే ఊపిరితిత్తుల క్యాన్సర్, సీవోపీడీ, టీబీ వంటివి ఇప్పుడు యువకుల్లోనూ కనిపిస్తున్నాయి. అంతేకాకుండా, స్లీప్ అప్నియా, బ్రోన్కైటిస్, పల్మనరీ ఫైబ్రోసిస్ లాంటి ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

ఆస్తమా, న్యుమోనియా వంటి జబ్బులు :

ఈ రెండు వేరువేరుగా ఉంటుంది. ఆస్తమా దుమ్ము, మొక్కుల పుప్పొడి రేణువులు, పెంపుడు జంతువుల నుంచి డాంగ్రస్ వల్ల కొంతమందికి ఆస్తమా వస్తుంది. కొంతమందికి వారసత్వం ద్వారా 40-50 శాతం ద్వారా సంక్రమించవచ్చు. కానీ, న్యుమోనియా అనేది వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక రకమైన ఇన్ఫెక్షన్. సీజనల్ ఫ్లూ ద్వారా న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంది. ఇది ఊపిరితిత్తులలోని గాలి గదులను (ూశ్రీజవశీశ్రీఱ) శ్లేష్మంతో నిండిపోతుంది. ఫలితంగా, ఆక్సిజన్ లెవల్స్ తగ్గిపోవడం, ఆయాసం వస్తుంది.

వాయు కాలుష్యం :

పొగమంచులో మార్నింగ్ వాకింగ్ వెళ్లేవారు, కాలుష్యభరిత ప్రాంతాల్లోని పాఠశాల్లో కూర్చొనే విద్యార్థులు, ట్రాఫిక్ లో రోజువారీ ప్రయాణాలు చేసేవారు, ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే విషపూరితమైన గాలిని పీలుస్తున్నారు. దీనివల్ల ఊపిరితిత్తులు చిన్న వయసులో గుల్లవుతున్నాయంటున్నారు నిపుణులు. ఇలా కాలుష్యం వల్ల లంగ్ క్యాన్సర్, బ్రోన్కైటిస్, సీవోపీడీ, ఆస్తమా లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, బయటిగాలి మాత్రమే కాదని, వంటింట్లో వెలువడే వాయువులూ కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని వివరిస్తున్నారు.

స్మోకింగ్ :

సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులకు కలిగే నష్టం చాలా తీవ్రమైనది. స్మోకింగ్ చేసినప్పుడు అది గుండె, మెదడుకు సంబంధించిన రక్తనాళాలపై ప్రభావం చూపిస్తుంది. తద్వారా హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ పెరుగుతుంది. సిగరెట్ పొగలో 4000 నుంచి 5000 రకాల హానికరమైన రసాయనాలు ఉంటాయి. వీటిలో కనీసం 70-80 రకాల క్యాన్సర్ వ్యాధులకు కారణమవుతాయట. ఈ క్రమంలో రోజుకు ఒక్క సిగరెట్ తాగినా లంగ్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీన్ని మానేస్తే పదేళ్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం 50 శాతం తగ్గుతుందని అనేక అధ్యయనాల్లో వెల్లడైందని చెప్తున్నారు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసా :

కాలుష్యం, కఫం, ఇతర మలినాలు లోపలకి వెళ్లి ఊపిరితిత్తులను దెబ్బతీస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు లంగ్స్ ను శుభ్రంగా ఉంచుకోవాలి. లంగ్స్ వాటంతట అవే శుభ్రమవుతాయి. అయితే, జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లతో ఈ సహజ ప్రక్రియ మరింత మెరుగవుతుంది. దీర్ఘశ్వాస తీసుకోవడం, మైండ్‌ఫుల్ బ్రీతింగ్ ద్వారా లంగ్ కెపాసిటీ పెరుగుతుంది. ఊపిరితిత్తులకు అందే ఆక్సిజన్ మోతాదు మెరుగవుతుంది. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచాలి. అప్పుడు ఊపిరితిత్తుల్లోని కఫం కరిగిపోతుంది. మలినాలు బయటకు పోతాయి. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ని ఉపయోగించాలి. అల్లం, పసుపు, నిమ్మజాతి పండ్లు, ఆకుకూరలు, క్యారెట్లు, హెర్బల్ టీలు యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఊపిరితిత్తుల్లోని మలినాలను శుభ్రం చేస్తాయి. వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి కార్డియో ఎక్సర్‌సైజ్ లు ఊపిరితిత్తులను దృఢంగా మారుస్తాయి. యోగా కూడా మంచి ఫలితాన్నిస్తుంది. యూకలిప్టస్, పుదీనా ఆకులను వేసి మరిగించిన నీళ్లతో ఆవిరి పట్టుకుంటే కఫం తొలగిపోతుంది. ఇవి అప్పటికప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని తొలగిస్తాయి. నిత్యం కాలుష్యంలో పనిచేసే కార్మికులు వెంటిలేషన్ బాగుండేలా చూసుకోవాలి. హానికరమైన పొగలను బయటకు పంపే ఎగ్జాస్ట్ ఫ్యాన్స్ ఉపయోగించాలి. గాలిలోని ధూళిని నిరోధించడానికి చీ95 మాస్కులు లేదా రసాయన పొగలను అడ్డుకునే హాఫ్ ఫేస్/ఫుల్ ఫేస్ రెస్పిరేటర్లను తప్పనిసరిగా ధరించాలి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పరీక్షించడానికి ఏటా పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# డబ్ల్యూపీఎల్‌లోకి చెన్నై సూపర్ కింగ్స్- ఎప్పుడో చెప్పిన ఫ్రాంఛైజీ సీఈఓ


**ఎట్టకేలకు డబ్ల్యూపీఎల్‌లోకి అడుగు పెట్టనున్న చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీ- సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ వెల్లడి**




మహిళల క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్ కే) సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో సీఎస్‌కే ఫ్రాంఛైజీ డబ్ల్యూపీఎల్‌లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతోంది. తమిళనాడులో జరిగిన 'ఇన్వెస్ట్ ఇన్ తమిళనాడు' సదస్సులో సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఈ విషయాన్ని వెల్లడించారు. మహిళల క్రికెట్‌లో పెట్టుబడులు పెట్టడమే తమ మొదటి లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి రాకపోయినా, భవిష్యత్తుల్లో మహిళల క్రికెట్ జట్టులో పెట్టుబడులు పెట్టడానికి ఫ్రాంచైజీకి స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఫ్రాంచైజీ దీర్ఘకాలిక ప్రణాళికల గురించి అడిగినప్పుడు విశ్వనాథన్ ఇలా అన్నారు. "ప్రస్తుతమే ఈ నిర్ణయం అమల్లోకి రాకపోయినా, భవిష్యత్తులో సీఎస్‌కే తన పరిధిని విస్తరించనుంది. అందులో తొలి ప్రాధాన్యం మహిళల క్రికెట్‌కే ఉంటుంది. కాలక్రమేణా ఇతర క్రీడల్లో కూడా సీఎస్ కే అవకాశాలను అన్వేషించవచ్చు." అని కాశీ విశ్వనాథన్ తెలిపారు. ప్రస్తుతం ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్లు మాత్రమే ఉన్నాయి. అవి ముంబయి, బెంగళూరు, దిల్లీ, గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్. అయితే చెన్నై, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి ప్రముఖ ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఇప్పటివరకు మహిళల లీగ్‌లోకి ప్రవేశించలేదు.లీగ్ ను విస్తరించడంపై చర్చలు అయితే, ఇటీవలి కాలంలో డబ్ల్యూపీఎల్ విస్తరణపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇందులో చేరే కొత్త జట్లు గురించి ఫ్రాంచైజీ యజమానులు బహిరంగంగా చర్చించారు. డబ్ల్యూపీఎల్ వేలం సమయంలో, దిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్, లీగ్ ను విస్తరించడంపై బీసీసీఐ పరిశీలిస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం ఉమెన్స్ ప్రీమియర్ లీగ్, రెండు లేదా మూడు వేదికల్లో మాత్రమే 'కారవాన్ ఫార్మాట్ 'లో జరుగుతోంది. కానీ భవిష్యత్తులో 'హోమ్ అండ్ అవే' విధానంలో టోర్నమెంట్ నిర్వహించాలన్నది బీసీసీఐ లక్ష్యమని జిందాల్ చెప్పారు. 2025లో జరిగిన వేలం సమయంలో 'హోమ్ అండ్ అవే' గురించి ఆయన ప్రస్తావించారు. డబ్ల్యూపీఎల్‌ను కూడా హోమ్ అండ్ అవే ఫార్మాట్‌లో చూడాలని తాము కోరుకుంటున్నామని జిందాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం డబ్ల్యూపీఎల్ కోసం కేటాయించిన సమయం చాలా తక్కువగా ఉందన్నారు. భవిష్యత్తులో తమకు ఎక్కువ సమయం లభిస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. అప్పుడు లీగ్ మరింత బలపడుతుంది! అదేవిధంగా, రాబోయే రోజుల్లో కొత్త జట్లు రావడం తప్పనిసరిగా జరుగుతుందని కూడా జిందాల్ పేర్కొన్నారు. "ఏదో ఒక సమయంలో ఒకటి లేదా రెండు కొత్త జట్లు చేరతాయని నేను భావిస్తున్నాను. అప్పుడు లీగ్ మరింత బలపడుతుంది. 14 నెలల వ్యవధిలోనే రెండు డబ్ల్యూపీఎల్‌లు జరుగుతున్నాయి. బీసీసీఐ ఒక జట్టును జోడించి, దానితో పాటు హోమ్-అండ్-అవే ఫార్మాట్‌కు మారాలని ప్లాన్ చేస్తోందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అది క్రికెట్ అభిమానులకు, ఆటగాళ్లకు, అలాగే క్రికెట్ అభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది" అని జిందాల్ పేర్కొన్నారు. ముగింపు దశకు చేరుకున్న డబ్ల్యూపీఎల్! ఇదిలా ఉండగా, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంది. ఈ సీజన్ ఫైనల్ ఫిబ్రవరి 5న జరగనుంది. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. గురువారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్ సీబీ) ఘన విజయం సాధించింది. 144 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 13.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఛేదించింది. అయితే, ఈ రోజు (మంగళవారం) సాయంత్రం గుజరాత్ జెయింట్స్ , దిల్లీ క్యాపిటల్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్స్ లో ఆర్ సీబీతో తలపడనుంది.

# సుంకాల తగ్గింపుతో ఎగుమతుల్లో భారత్ ఆధిపత్యం- బంగ్లాదేశ్, చైనా, పాక్‌కు భారీ దెబ్బ

**అమెరికాతో భారత్ కొత్త వాణిజ్య ఒప్పందం- ఆసియా ఎగుమతి మార్కెట్‌లో టాప్ లో భారత్**



ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య ఒప్పందానికి ఎట్టకేలకు తెరపడింది. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో ఆసియా ఎగమతి మార్కెట్‌లో చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నాళ్లు 50శాతం టారిఫ్‌లతో ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌కు దూరంగా భారత్, సుంకాల తగ్గింపుతో ముందంజలోకి దుసుకొచ్చింది.

మొదటి స్థానంలో భారత్

అమెరికా సవరించిన టారిఫ్‌లతో భారతీయ ఎగుమతిదారులకు ఏకంగా 32 శాతం పన్ను భారం తగ్గింది. ఇది భారత ఎగుమతులకు భారీ ఊరట అని చెప్పాలి. భారత్ ఆసియా ఎగుమతి మార్కెట్‌లో మొదటి స్థానంలో నిలిచింది. ఎగుమతుల్లో ప్రాంతీయ ప్రత్యర్థులైన చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంకల కంటే మెరుగైన స్థానంలో నిలిచింది. ఈ డీల్ ముందు వరకు ఆసియాలోనే భారీగా అమెరికా టారిఫ్‌లను ఎదుర్కొన్న దేశం భారత్. ఒక్కరాత్రిలో అది తలకిందులైంది. ఇప్పుడు 18శాతంతో అతి తక్కువ సుంకాలు విధిస్తున్న దేశాల జాబితాలో టాప్‌లోకి వచ్చేసింది. ప్రస్తుతం పాకిస్థాన్‌పై 19శాతం, శ్రీలంకపై 20శాతం, బంగ్లాదేశ్‌పై 20శాతం, వియత్నాంపై 20శాతం, ఇండోనేషియా, మలేసియా, థాయ్‌లాండ్‌పై 19శాతం చొప్పున, చైనాపై 34శాతం సుంకాలు అమల్లోకి ఉన్నాయి. చైనాపై భారత్ కంటే దాదాపు రెట్టింపు టారిఫ్‌లు అమల్లో ఉండటం గమనార్హం. అయితే ఆసియాలో అఫ్గానిస్థాన్ ఒక్కటే భారత్ కంటే తక్కువ టారిఫ్‌లు 15శాతం ఎదర్కొంటోంది. కానీ, ఆసియా ఎగుమతి మార్కెట్‌లో అఫ్గానిస్థాన్ భారత్‌కు ఏ మాత్రం పోటీ కాదు.

భారత్‌కు ప్రయోజనాలు ఇవే

టారిఫ్‌ల తగ్గింపుతో అమెరికా మార్కెట్లో భారతీయ ఉత్పత్తులు చౌకగా లభించి, ఎగుమతులు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, పాదరక్షల వంటి కీలక రంగాలలో వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీ పడుతున్న భారతీయ కంపెనీలకు భారీ ఊరట కలగనుంది. టెక్స్‌టైల్స్, జెమ్స్, జ్యువెలరీ, ఫార్మా రంగాలు అమెరికా మార్కెట్‌లో మరింత పోటీనిస్తాయి. సుంకాల సవరింపు తర్వాత ఆసియా ఎగుమతి మార్కెట్‌లో చైనాతో పోలిస్తే భారత్ ఇప్పుడు చాలా బలీయమైన స్థితిలో ఉంది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలను తమ తయారీ కేంద్రాలను చైనా నుంచి భారత్‌కు మార్చేలా ప్రోత్సహిస్తుంది. భారత్ కూడా అమెరికా ఉత్పత్తులపై ఉన్న సుంకాలను, అడ్డంకులను తొలగించి, 'జీరో' స్థాయికి తీసుకెళ్లడానికి ఒప్పుకున్న నేపథ్యంలో ఇరు దేశాల వాణిజ్యం కొత్త పుంతల తొక్కనుంది.

ప్రధాని నరేంద్ర మోదీతో జరిపిన 30 నిమిషాల ఫోన్ సంభాషణ అనంతరం, భారత్ నుంచి వచ్చే ఎగుమతులపై సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. గత ఏడాది కాలంగా భారత్ నుంచి అమెరికాకు వెళ్లే ఉత్పత్తులపై మొత్తం 50 శాతం వరకు సుంకాల భారం పడుతోంది. ఇందులో 25శాతం పరస్పర సుంకాలు కాగా, రష్యా నుంచి ఆయిల్ కొంటున్నామన్న కారణంతో మరో 25శాతం టారిఫ్‌లను అదనంగా ట్రంప్ భారత్‌పై విధించారు. అయితే తాజా డీల్‌లో భాగంగా అదనపు సుంకాలను పూర్తిగా తొలగించిడమే కాకుండా, పరస్పర టారిఫ్‌లను 18శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

సుంకాల తగ్గింపుపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి చేస్తే, అది ప్రజలకు మేలు చేయడమే కాకుండా, పరస్పర ప్రయోజనకరమైన సహకారం కోసం అపారమైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ట్రంప్ నాయకత్వం చాలా కీలకమని వ్యాఖ్యానించారు. శాంతి కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ట్రంప్‌తో కలిసి పని చేస్తామని చెప్పారు.

## ఆవు"ను జాతీయ జంతువుగా ప్రకటించాలని చేపట్టిన సంతకాల సేకరణకు విశేష స్పందన..



హైదరాబాద్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : ఆవు"ను జాతీయ జంతువు( ప్రాణి ) గా ప్రకటించాలని రైతు సంక్షేమ సేవ సంఘం ఆద్వర్యం లో చేపట్టిన సంతకాల సేకరణకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల నుండి మంచి స్పందన లబిస్తుందని రైతు సంక్షేమ సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ అలాగే ఆవు"ను జాతీయ జంతువు( ప్రాణి ) గా ప్రకటించాలని కోరుతూ ప్రదానమంత్రికి పోస్ట్ కార్డుల ఉద్యమానికి కుడా విశేశ స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.మన తెలుగు రెండు రాష్ట్రాలలో దేశంలోనే పశుసంపద ఎక్కువగా ఉండే రాష్ట్రాలుగా తీర్చిదిద్దాలని తద్వారా గో ఆధారిత సేంద్రియ వ్యవసాయాన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని తెలిపారు.గోవధ ఆగాలన్న పశుసంపద పెరగాలన్న ఆవును జాతీయ జంతువుగా ప్రకటించడమే ఏకైక మార్గం సంవత్సరానికి దేశంలో 50 లక్షల ఆవులు బలి కావడం చాలా బాధాకరం 50 వేల కోట్లు వ్యాపారం చేసే కాలాంతకుల ఆగడాలు ఆపాలి ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి ప్రజల నుండి 5 లక్షల సంతకాలు ఒక లక్ష పోస్ట్ కార్డులతో విన్నపం రైతు సంక్షేమ సేవ సంఘం ద్వారా తెలుపనున్నామన్నారు.అలాగే త్వరలో హైదరాబాద్ మహా నగరంలో ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఒక భారీ ర్యాలీ కూడా నిర్వహించబోతున్నామన్నారు. దీనికి సహకరిస్తున్న తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలు ఆవు ప్రజల మధ్యలో పల్లెటూరులో రైతుల చేతు లో పోషించబడాలి వ్యవసాయానికి అనుసంధానంగా అని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు.



## మేడారం జాతరలో భక్తులు సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు...



హైదరాబాద్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : తెలంగాణలో నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగిన మేడారం జాతరలో భక్తులు సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు చేసినట్లు అంచనా. కోటిన్నర మంది భక్తులు హాజరుకాగా, 14 లక్షల మేకలు, గొర్రెలను బలిచ్చినట్లు తెలుస్తోంది. ఒక్క మద్యం కోసమే రూ.10 కోట్లు, మాంసం-మద్యం కలిపి రూ.400 కోట్లు వెచ్చించినట్లు సమాచారం. వీటితో పాటు కోటికి పైగా కొబ్బరికాయలు, 500 టన్నుల బెల్లం విక్రయాలు జరిగాయి.

## సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలం...

సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన భక్తులకు ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలి....


శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి డిమాండ్...




హైదరాబాద్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని.. జాతర నిర్వహణకు శాశ్వత ఏర్పాట్లు చేస్తామని సీఎం, మంత్రులు ఉత్తర కుమార ప్రగాల్భాలు పలికారు. 15 గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. కనీస ఏర్పాట్లు చేయలేకపోయారన్నారు మధుసూదనా చారి. ఇదొక్క వైఫల్యం చాలు రేవంత్ ప్రభుత్వం ఎట్లా పనిచేస్తోందో చెప్పడానికి. కేసీఆర్ హయాంలో సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా జరిగింది. మాటలు తప్ప ఈ ప్రభుత్వంలో చేతలు లేవు. సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన భక్తులకు ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని మధుసూదనా చారి డిమాండ్ చేశారు.నిన్నకేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వెకిలి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. రేవంత్ మాటలు సిట్ విచారణను ప్రభావితం చేసేలా ఉన్నాయి. కేసీఆర్ ఏనాడు కూడా విచారణ ను ఎదుర్కోను అని అనలేదు ..మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున మొదటి నోటీసు విచారణకు టైమ్ కోరారు. ఎన్నో విచారణలను రెండేళ్లలో ఎదుర్కొన్నాం. దేనికి భయపడమన్నారు.కేసీఆర్ ముమ్మాటికీ జాతిపితే.. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన చరిత్ర కేసీఆర్‌దన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా ఉంటారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డిది చీమ కాలంత ప్రమేయం కూడా లేదు. నిన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి విద్వేష పూరిత ప్రసంగాలు వద్దని సూచించినా దాన్ని పెడచెవిన పెట్టి రేవంత్ కేసీఆర్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేశారని సిరికొండ మధుసూదనా చారి అన్నారు.రేవంత్ ది కుక్క తోక వంకర అనే బుద్ధి. హార్వర్డ్ వెళ్లినా అంతరిక్షం వెళ్లినా రేవంత్ బుద్ధి మారదు. గ్యారంటీల అమలు వదిలి గారడీ ప్రభుత్వాన్ని నడుపుతున్నాడుడ కేసీఆర్ పదవులకు రాజీనామా చేసి సొంతగా పార్టీ పెట్టి తెలంగాణ సాధించారుడరేవంత్ తన చిల్లర బుద్ధిని చాటుకుంటూ కేసీఆర్‌పై అదే పనిగా పిచ్చి విమర్శలు చేస్తున్నారు. రేవంత్ విమర్శలను తెలంగాణ సమాజం గమనిస్తోంది. తగిన బుద్ధిచెబుతుందన్నారు మధుసూదనా చారి.

## జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేరిట ఫేక్ ఐడెంటిటీ...

వాట్సాప్, ఫేస్ బుక్ సామాజిక మాధ్యమాల ద్వారా ఇతరులకు సందేశాలు...





జనగామ//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : సైబర్ నేరగాళ్లు తాజాగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేరిట ఫేక్ ఐడెంటిటీ సృష్టించి వాట్సాప్, ఫేస్ బుక్ సామాజిక మాధ్యమాల ద్వారా ఇతరులకు సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా వెంటనే అప్రమత్తమయ్యారు.సోషల్ మీడియాలో తన పేరిట ఫేక్ ఐడెంటిటీ ప్రొఫైల్ క్రియేట్ చేసిన సైబర్ నేరగాళ్లపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఫేక్ ఐడెంటిటీ ప్రొఫైల్ వాట్సాప్, ఫేస్ బుక్ నుంచి తన పేరిట వచ్చే సందేశాలకు ప్రజలు ఎవరు కూడా స్పందించొద్దని కలెక్టర్ సూచించారు. స్థానిక సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ గా మారింది.

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల సంగతి దేవుడెరుగు..

గురుకులాల పరిస్థితి అధ్వాన్నం చేశారు...

మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం..



హైదరాబాద్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల సంగతి దేవుడెరుగు.. ఉన్న గురుకులాల పరిస్థితి అధ్వాన్నం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పాము కాటుకు గురై ఆస్పత్రిలో చేరిన గురుకుల విద్యార్థిని ప్రాణానికి పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గురుకులంలో ఇంటర్ విద్యార్థిని అశ్మిత పాముకాటుకు గురై మృత్యువుతో పోరాడుతుందన్న ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించారు. విద్యార్థిని పాము కాటుకు గురైన వార్త తనను ఎంతో కలిచివేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి గారు మీ పాలనలో గురుకులాలు విద్యా నిలయాలా..? లేదంటే విషసర్పాలకు ఆవాసాలా..? అని హరీష్ రావు ప్రశ్నించారు.సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా ఇది మీ పరిపాలనా వైఫల్యం కాదాడ? రూ.20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అని చెబుతూ రంగుల లోకం చూపిస్తూ గురుకులాలను మీరు గాలికి వదిలేయడం సిగ్గుచేటన్నారు. గురుకులాల్లో పిచ్చి మొక్కలు తొలగించే దిక్కులేదు. చిమ్మచీకట్లో లైట్లు వేసే నాథుడు లేదు. అపరిశుభ్రత కారణంగా గురుకులాల్లో నేడు కుక్కకాట్లు, పాము కాట్లు సర్వసాధారణంగా మారిపోవడం అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు.గురుకుల బిడ్డలకు కడుపునిండా తిండి లేదు.. ప్రాణాలకు రక్షణ లేదన్నారు. సీఎం హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి విదేశాల్లో ఫొటోలకు పోజులిస్తే ఇక్కడ పేద విద్యార్థులు ఆస్పత్రి పాలై కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు చదువుకోవడానికి వెళ్తున్నారా.. లేక చావుతో పోరాడేందుకు వెళ్తున్నారా.. అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి పతనమవుతున్న గురుకులాలను కాపాడాలి. రాజకీయ కక్షసాధింపుల మీదున్న శ్రద్ధలో కొంతైనా పేద పిల్లల బతుకుపై పెట్టండని విజ్ఞప్తి చేశారు.

# ఈ ఏడాది చివరి నాటికి ఎయిమ్స్ బీబీనగర్ హాస్పిటల్‌ను పూర్తి....

## కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి...




హైదరాబాద్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : ఈ ఏడాది చివరి నాటికి ఎయిమ్స్ బీబీనగర్ హాస్పిటల్‌ను పూర్తిచేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎయిమ్స్ బీబీనగర్ క్యాంపస్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు అనంతరం ఎయిమ్స్ బీబీనగర్ పనుల పురోగతిపై కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ 202 ఎకరాల విస్తీర్ణంలో, 750 పడకల సామర్థ్యంతో, అన్ని రకాల ఆధునిక వసతులతో ఎయిమ్స్ నిర్మాణం జరుగుతోందన్నారు. మొత్తం రూ. 1,110 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా ఈ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు.ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తూ, అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, దేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిమ్స్‌లు ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రమే బ్రౌన్ ఫీల్డ్ ఎయిమ్స్ నిర్మాణం జరుగుతుండటం ప్రత్యేకతగా పేర్కొన్నారు.మెడికల్ విద్యార్థుల కోసం 24 అంతస్తులతో హాస్టల్ భవనాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ఎయిమ్స్‌లో వెయ్యికి పైగా సిబ్బంది నియామకం జరిగిందని, ఈ సంవత్సరం జనవరి 1 నుంచే ఎమర్జెన్సీ సేవలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఎమర్జెన్సీ బ్లాక్‌లో ప్రస్తుతం 220 పడకలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఎయిమ్స్‌లో వైద్య పరిశోధన (రిసెర్చ్) కార్యకలాపాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎయిమ్స్‌లో మొత్తం 880 మంది మెడికల్ విద్యార్థులు ఉన్నారని, అందులో 497 మంది వీదీదూ, 146 మంది స్పెషలిస్ట్ కోర్సులు, 142 మంది నర్సింగ్ కోర్సులు చదువుతున్నారని వివరించారు.రోగులతో పాటు వారి సహాయకుల కోసం "అమృత్ నివాసం" పేరుతో ప్రత్యేక నివాస వసతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎయిమ్స్‌లో నిత్యం సుమారు 1,800 మంది రోగులు వ్రా సేవలు పొందుతున్నారని తెలిపారు.నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులతో సమీక్ష నిర్వహించామని, నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ వైద్య సేవలు నిలిచిపోకుండా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం దీూషి, మీూషి నర్సింగ్ కోర్సులు కొనసాగుతున్నాయని, విద్యార్థులు ఖ+, ౢా+ హాస్టల్స్‌లో నివసిస్తూ వైద్య విద్యను కొనసాగిస్తున్నారని తెలిపారు.ఇప్పటివరకు ఎయిమ్స్ నిర్మాణంపై రూ. 831 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మొత్తం పనుల్లో 86 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. ఆయుష్మాన్ భవ మరియు ఆరోగ్య శ్రీ పథకాల కింద పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తామని, మిగతా వారికి కూడా నామమాత్రపు ఫీజులు మాత్రమే ఉంటాయని చెప్పారు.ఎయిమ్స్ పూర్తయితే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఎయిమ్స్ సమీపంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే రూ. 450 కోట్లతో వీమీూ రెండో దశ ప్రాజెక్ట్ రాబోతోందని, అది పూర్తయితే ఎయిమ్స్ సమీపంలో వీమీూ స్టాప్ కూడా ఏర్పాటు అవుతుందని వెల్లడించారు.ఎయిమ్స్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు

# నెల రోజుల పాటు చక్కెర తినడం మానేసి చూడు...



హైదరాబాద్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : మనం తీసుకునే ఆహారంలో చక్కెర ఒక భాగమైనదని చెప్పవచ్చు. ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రం నిద్రించే వరకు ఏదో ఒక రూపంలో చక్కెరను తీసుకుంటూనే ఉంటాం. టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, కుక్కీస్ ఇలా ఏదో ఒక రూపంలో చక్కెర మన శరీరంలోకి వెళ్తూనే ఉంటుంది. అయితే చక్కెరను తీసుకోవడం 30 రోజుల పాటు మానేయడం వల్ల మనం అనేక శారీరక, మానసిక మార్పులను గమనించవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే చక్కెరను మానేసిన తరువాత మొదట్లో మనం కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. చక్కెరను తీసుకోవడం మానేసిన తరువాత చిరాకు, అలసట, ఆందోళన వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. మెదడు చక్కెర అందించే డోపమైన్ హిట్ ను కోల్పోవడం వల్ల ఇలా జరుగుతుంది. చక్కెర తీసుకోవాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. శరీరం నెమ్మదిగా చక్కెరకు దూరం అయ్యే కొద్దీ ఈ కోరికలు తగ్గుతూ వస్తాయి.

### కొవ్వు కరుగుతుంది..

అయితే డిటాక్స్ ట్రెండ్ కంటే ఎక్కువగా చక్కెరను తీసుకోకపోవడం వల్ల మన శరీరానికి కలిగే మేలే ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇలా చక్కెరను తీసుకోవడం తగ్గించడం వల్ల క్రమంగా రెండవ వారం నాటికి రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. రక్తంలో గ్లూకోజ్ మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతుంది. ఇన్సులిన్ స్థాయిలు తగ్గడంతో శరీరం నిల్వ ఉన్న కొవ్వును కరిగించడం ప్రారంభిస్తుంది. తద్వారా శరీర బరువు తగ్గుతుంది. ఇక మూడవ వారం కూడా చక్కెరను తీసుకోవడం మానేయడం వల్ల మనం దీర్ఘకాలిక ప్రయోజనాలనుగమనించవచ్చు. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దద్దుర్లు, మంట, మొటిమలు, పగుళ్లు వంటివి తగ్గుతాయి. అకాల వృద్ధాప్యం రాకుండా ఉంటుంది. రక్తంలో చక్కెర క్రాష్ లు తగ్గడం వల్ల మనం మరింత స్థిరంగా దృష్టి కేంద్రీకరించవచ్చు.

### కొలెస్ట్రాల్ అదుపులో..

క్యాలరీలు తీసుకోవడం తగ్గడం వల్ల శరీర బరువు తగ్గడాన్ని మనం ఎక్కువగా గమనించవచ్చు. అంతేకాకుండా అధిక కొలెస్ట్రాల్, ఫ్యాటీ లివర్ వంటి కాలేయ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక చక్కెర ఉండే స్వీట్లు, పానీయాలు, బేక్ చేసిన వస్తువులు తీసుకోవడం తగ్గించడం వల్ల ప్రజలు పండ్లు, గింజలు వంటి వాటిని తీసుకోవడానికి మొగ్గు చూపుతారు. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. చక్కెర కలిగిన ఆహార పదార్థాలకు బదులుగా నానబెట్టిన ఖర్జూరాలు, పెరుగు వంటి వాటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పేగు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

### ఉత్సాహంగా మారుతారు..

అంతేకాకుండా చక్కెరలో వచ్చే హెచ్చుతగ్గులు బద్దకం, చిరాకుకు కారణమవుతాయి. కనుక చక్కెరను మానేయడం వల్ల మనం ఉత్సాహంగా ఉండడంతో పాటు మానసికంగా ఉత్సాహంగా ఉండవచ్చు. ఇలా నెలరోజుల పాటు చక్కెర తీసుకోవడం మానేయడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. చక్కెర మానేయడం తాత్కాలికంగానే కాకుండా స్థిరమైన జీవనశైలి ఎంపికగాఉండాలని వారు సూచిస్తున్నారు. చక్కెరకు బదులుగా బెల్లం, తేనె, ఖర్జూరం వంటి వాటిని మితంగా తీసుకోవాలి. అలాగే తీపి వంటకాల తయారీలో చక్కెరకు బదులుగా యాలకులు, దాల్చిన చెక్క వంటి వాటిని వాడడం వల్ల తీపి తింటున్నామన్న అనుభూతి పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

## మద్దెల దినేష్ కు అడుగడుగున ప్రజాస్వీకారం...

ప్రచారంలో యువత, విద్యార్థులు, మహిళా సంఘాల భారీ మద్దతు...

డివిజన్ అభివృద్ధి కోసం నిస్వార్థ సేవలతో రాజకీయాల్లో కొత్త మార్గం సృష్టించడానికి హామీ...





గోదావరిఖని//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 43వ డివిజన్ లో ఆసక్తికరమైన ప్రచారం కొనసాగుతోంది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి మద్దెల దినేష్, స్థానిక ప్రజల గుండెను గెలుచుకుంటూ అడుగడుగున జననీరాజనాలను స్వీకరించారు. డివిజన్ అభివృద్ధి కోసం నిశ్చితంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రచారంలో భాగంగా డివిజన్ మైదానాల్లో జరిగిన పాదయాత్రల్లో మద్దెల దినేష్ స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. కాలుష్యం, చెత్త నిర్వహణ లోపాలు, వసతి ప్రాంతాల అభివృద్ధి వంటి సమస్యలను గుర్తించి వాటిని సత్వర పరిష్కరించేందుకు గట్టి నిర్ణయం వ్యక్తం చేశారు. ప్రజలు, పెద్దలు ఆయా సమస్యలను చర్చిస్తూ, ఇబ్బందులు, లోపాలను వివరించారు.డివిజన్ వృద్ధులు, యువత, వ్యాపార వేత్తలు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల ప్రతినిధులు మద్దెల దినేష్ ను ఆశీర్వదించి, నిస్వార్థ విధానాలను ప్రశంసించారు. "మద్దెల దినేష్ లాంటి యువత రాజకీయాల్లోకి రావాలి, గెలవాలి, డివిజన్ సమస్యలను పరిష్కరించాలి" అని వారు స్పష్టం చేశారు.డివిజన్ లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిలో నష్టపడ్డ అంశాలు, గత పాలకుల అసమర్థత కారణంగా పునరుద్ధరించబడలేదని తెలిపారు. డివిజన్ అభివృద్ధి కోసం నిస్వార్థ సేవలతో ముందుకు వచ్చిన యువతను గెలిపించాలని ప్రచారంలో మద్దెల దినేష్ రోడ్లు, పార్కులు, డ్రెయిన్ నెట్‌వర్క్, విద్యుత్ సమస్యలు, చెత్త నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి స్థానిక సమస్యలపై ప్రత్యక్ష స్పందనతో ప్రజల విశ్వాసాన్ని పొందారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు డివిజన్ అభివృద్ధి కోసం ఆయనకు భరోసా వ్యక్తం చేశారు. అవినీతి పరులు, వలసవాదులు, స్వార్థ రాజకీయ నాయకులు ప్రాధాన్యత పొందరాదు. డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి మాత్రమే ప్రధాన లక్ష్యం అని మద్దెల దినేష్ లాంటి నిస్వార్థ నాయకులకే మన ఓటు అని ప్రజలు ముక్తకంఠంతో మద్దెల దినేష్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. ప్రచారంలో యువత, మహిళా సంఘాలు, వృద్ధుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, వ్యాపార వేత్తలు భారీ సంఖ్యలో మద్దతు వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కృషి కోసం మద్దెల దినేష్ తప్ప మరెవరూ గెలవకూడదని స్థానికులు స్పష్టం చేశారు.అంతేకాక పారిశుద్ధ్య, విద్య, రోడ్లు, స్త్రీ శక్తి, ఆటపాట,వ్యాపార అభివృద్ధి, పంచాయతీ సేవలలో నూతన మార్గాలను అమలు చేసి, ప్రజల సమస్యలను స్వయంగా పరిష్కరించి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## నడుస్తున్న ద్విచక్ర వాహనంలో ఒక్కసారిగా మంటలు..

మంటల్లో పూర్తిగా దగ్ధమైన బైక్...




కొండాపూర్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : నడుస్తున్న ద్విచక్ర వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగిన సంఘటన మాదాపూర్‌లోని కేబుల్ బ్రిడ్జిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రోడ్ నెంబర్ 45 వైపు నుంచి ఐకియా వైపు తన ద్విచక్ర వాహనం(పల్సర్) పై వెళ్తున్న కొమనంతల జతిన్ కేబుల్ బ్రిడ్జి పైకి రాగానే ఒక్కసారిగి మంటలు చెలరేగాయి. గమనించిన జతిన్ బైక్ ను పక్కన ఆపడంతో ప్రమాదం తప్పింది. కాగా మంటల్లో బైక్ పూర్తిగా దగ్ధమైంది. అటుగా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు భయాందోళనకు గురయ్యారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ గద్వాల కాంగ్రెస్‌లో గందరగోళ పరిస్థితి...



గద్వాల//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : మున్సిపల్ ఎన్నికల వేళ గద్వాల కాంగ్రెస్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది. జోగులాంబ గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో సీట్ల పంపకాల వ్యవహారం కొలిక్కి రావడంతో.. 37 వార్డులకుగాను 7 సీట్లను సరిత తిరుపతయ్య వర్గం, 30 సీట్లు ఎమ్మెల్యే బండ్ల వర్గానికి కేటాయించారు. అయితే ముందుగానే నేడు ఉదయం ఎమ్మెల్యే బండ్ల వర్గానికి మొత్తం 37 వార్డులకుగాను అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీ ఫాంలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన అభ్యర్థులంతా అధికారులకు భీ ఫామ్‌లను సమర్పించారు.ఇదిలా ఉంటే మరోవైపు సరితా తిరుపతయ్య వర్గం తమకు అధిష్టానం 7 వార్డులను కేటాయించిందంటూ బీ ఫామ్‌లతో దర్శనమిచ్చారు. కాగా ఆ 7 వార్డులకు ఇప్పటికే ఎమ్మెల్యే బండ్ల వర్గానికి చెందిన అభ్యర్థులు బీ ఫామ్‌లు సమర్పించారు. ఇలా ఒకేసారి 7 వార్డులకు రెండు వర్గాలకు కాంగ్రెస్ బీ ఫామ్‌లు ఇవ్వడం పట్ల గందరగోళ పరిస్థితి నెలకొంది. రెండు వర్గాలకు చెందిన వ్యక్తుల్లో ఇంతకీ ఎవరి బీ ఫామ్‌లు చెల్లుతాయనేది తెలియాల్సి ఉంది.

## అధికార పార్టీలో టికెట్ చిచ్చు

బీఫామ్ వివాదంతో రాజకీయ రణక్షేత్రంగా మారిన రామగుండం...

గోదావరిఖని//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : మున్సిపల్ ఎన్నికల వేళ పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వరుస వివాదాలకు కేంద్రంగా మారుతోంది. ఇప్పటికే రాజకీయ ఉద్రిక్తతలతో నిత్యం చర్చనీయాంశంగా నిలుస్తున్న రామగుండంలో తాజాగా అధికార పార్టీలో టికెట్ వివాదం తీవ్ర కలకలం రేపింది. పార్టీ అంతర్గత అసమ్మతులు బహిరంగంగా బయట పడటంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది.వివరాల్లోకి వెళితేడ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ లో డివిజన్‌కు సంబంధించిన బీ ఫారం కేటాయింపులో తీవ్ర గందరగోళం నెలకొంది. అధికార పార్టీకి చెందిన ఒకే డివిజన్‌కు ఇద్దరు అభ్యర్థులకు బీ ఫారం కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో బీ ఫారం సమర్పణ సమయంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కీలక దశలో ఉన్న సమయంలో ఇలాంటి పరిణామం చోటు చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఎవరి వద్ద అసలైన బీ ఫారం ఉందనే అంశంపై అయోమయం నెలకొనడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో డివిజన్ పరిధిలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.బీ ఫారం కేటాయింపులో జరిగిన తప్పిదమా, లేక ఉద్దేశపూర్వక రాజకీయ ఎత్తుగడలేనా అనే అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ అధిష్టానం నుంచి స్పష్టత రాక పోవడంతో వివాదం మరింత ముదిరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇప్పటికే రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు హోరాహోరీగా సాగుతున్న తరుణంలో ఈ టికెట్ చిచ్చు అధికార పార్టీకి తలనొప్పిగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.మొత్తానికి రామగుండం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీలో చోటు చేసుకున్న ఈ బీ ఫారం వివాదం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధిష్టానం ఈ అంశాన్ని ఎలా పరిష్కరిస్తుందో, చివరకు ఆ డివిజన్‌లో ఎవరు అధికార పార్టీ అభ్యర్థిగా బరిలో నిలుస్తారోనన్న ఉత్కంఠ నెలకొంది.

## జంతువుల కొవ్వు నుంచి నూనె.. ముఠా అరెస్ట్

జంతువుల కొవ్వు నుంచి నూనె తయారు చేస్తున్న ముఠా గుట్టును విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రట్టు చేశారు. ..



జంతు కళేబరాల కొవ్వు నుంచి నూనె తయారు చేస్తున్న ముఠా గుట్టును విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రట్టు చేశారు. ఏలూరు ఆదివారపు పేట తంగేళ్లమూడి ప్రాంతాల్లో నూనె తీస్తున్న ఇంటిని సోదా చేసి 15 లీటర్ల టిన్నులు 30 సీజ్ చేశారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు ఈ దాడుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐలు ప్రసాద్ కుమార్, గంగ భవాని, ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు

ఆకాంక్ష
బుధవారం- 04-ఫిబ్రవరి - 2026

## పాపన్నపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ...

### 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి  డీఈఓ విజయ




మెదక్, **ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) విజయ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆమె, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన విధానం, అకాడమిక్ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ విజయ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని, పట్టుదలతో ఏకాగ్రతను పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు హితవు పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, బలహీన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పరీక్షల దృష్ట్యా పునరావృత బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాలలతో పోటీగా ఫలితాలు సాధించగలరని డీఈఓ విజయ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయుడు దత్తు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం...

### చిరుధాన్యాలపై దృష్టి పెంచాలి: గండ్ల చంద్రయ్య...



నాగర్ కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** రైతులు అన్ని వేళల్లో సంఘటితంగా ఉంటూ తమ సమస్యలను తామే పరిష్కరించుకునే దిశగా ముందుకు సాగాలని భారతీయ కిసాన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గండ్ల చంద్రయ్య పిలుపునిచ్చారు. భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో మంగళవారం కిసాన్ సంఘ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ల చంద్రయ్య మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు చిరుధాన్యాల పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. చిరుధాన్యాల పంటల ద్వారా పంట మార్పిడి సాధ్యమవుతుందని, అదే సమయంలో అధిక దిగుబడితో పాటు స్థిరమైన ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు. గోమాత విశిష్టతను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని, గో ఆధారిత వ్యవసాయంపై రైతులు మక్కువ పెంచుకొని సహజ సాగు వైపు అడుగులు వేయాలని ఆయన అన్నారు. రైతులు సంఘటితంగా ఉంటేనే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి తమ హక్కులు సాధించగలరని, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనగలరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుద్దేటి ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ ఇందిర, మండలాధ్యక్షుడు మంతటి బాలస్వామి తదితరులు పాల్గొని రైతులకు సంఘం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

## మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మృతి....



మంథని//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి వార్తతో మంథని ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం మొదలైంది. ముత్తారం ఎంపీపీగా, 1994 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన రాంరెడ్డి ఐదేళ్లపాటు శాసనసభ్యునిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను తనవిగా భావించి పనిచేశారు. ముఖ్యంగా రైతుల కష్టాలు, గ్రామీణాభివృద్ధి అంశాలపై ఆయన చూపిన చిత్తశుద్ధి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. పదవుల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మిన నేతగా, రాజకీయాలకు మానవత్వాన్ని జోడించిన వ్యక్తిగా రాంరెడ్డి గుర్తుండిపోతారు. రైతు పక్షపాతిగా, ప్రజల మనిషిగా ఆయన సంపాదించిన గౌరవం అపారమైనది. మంచితనానికి మారుపేరుగా నిలిచిన ఆయన ఇక లేరన్న నిజం మంథని ప్రజలకు తీరని లోటుగా మారింది.

## లక్ష్యాల సాధనలో అశ్రద్ధకు తావు లేదు: డాక్టర్ రఫీక్...



నాగర్ కర్నూల్//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాల సాధనలో ఆరోగ్య సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని నాగర్ కర్నూల్ జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ స్పష్టంగా ఆదేశించారు. ఆశా దినోత్సవం సందర్భంగా మంగళవారం బిజినపల్లి మండలంలోని లట్టుపల్లి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన సమావేశాలకు ఆయన హాజరై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సబ్ సెంటర్ల వారీగా నెలవారీగా చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాల ఫిబ్రవరి నెల నిర్వహణ నివేదికలను డాక్టర్ రఫీక్ పరిశీలించారు. ఆశించిన స్థాయిలో పనితీరు కనిపించకపోవడంతో సంబంధిత సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అలా చేస్తే లక్ష్యాల సాధన సులభమవుతుందని సూచించారు. నిక్షయ్ పోర్టల్‌లో



నమోదు చేయాల్సిన ప్రతి వివరాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే జిల్లా రాష్ట్ర స్థాయిలో చివరి స్థానానికి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. క్షయ వ్యాధి కేసులు, వ్యాక్సినేషన్ వివరాలు, డెలివరీలు, ఎన్‌సీడీ కేసులు, హెపటైటిస్ వ్యాక్సిన్, రోగులకు అందించాల్సిన మందులు, ఆరోగ్య వైద్య విజ్ఞాన కార్యక్రమాలు వంటి అన్ని అంశాలను సంబంధిత ఆన్‌లైన్ సైట్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించాల్సిన రికార్డులు, రోగులకు సంబంధించిన ట్రీట్మెంట్ కార్డులు, ఫాలోఅప్ వివరాలను డాక్టర్ రఫీక్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించారు. భవిష్యత్తులో మరోసారి తనిఖీ నిర్వహించినప్పుడు ఇదే తరహా తప్పిదాలు పునరావృతం కాకూడదని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఫీక్‌తో పాటు పాలెం, లట్టుపల్లి ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారిణులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ప్రసన్న, ఎంఎల్‌హెచ్‌పీలు తేజస్విని, ప్రియాంక, టీబీ రిపోర్టింగ్ ఆఫీసర్ మినహాస్, ఎంపీహెచ్ఈఓ రాజేశ్వర్, సూపర్వైజర్లు శశికళ, సుజాత, సుంకోజు శ్రీనివాసులు, శ్రవణ్ కుమార్, భవిష్య భారత్ మేనేజర్ సబ్జాద్ అలీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా డాక్టర్లకు ఘన సన్మానం...



నాగర్‌కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** మహిళా డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందిస్తున్న మహిళా వైద్యాధికారిణులకు మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆశా డే, మహిళా డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమంలో వైద్య సేవలతో ప్రజల ఆదరణ పొందుతున్న డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సత్యలక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ ప్రియాంకలను జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రఫీక్ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఫీక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా డాక్టర్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్యం, క్షయ వ్యాధి నియంత్రణ, ప్రాథమిక వైద్య సేవలలో వారి పాత్ర అమూల్యమని కొనియాడారు. ప్రజారోగ్య పరిరక్షణలో మహిళా వైద్యుల కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని డాక్టర్లను సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో డాక్టర్ రఫీక్‌తో పాటు హోమియో డాక్టర్ సాయిరాం గౌడ్, మినహాజ్, రాజేశ్వర్, సుజాత, శ్రీనివాసులు, శ్రవణ్ కుమార్, భవిష్య భారత్ మేనేజర్ సజ్జద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం...

### హామీలు వెంటనే అమలు చేయాలి సీఐటీయూ...



నాగర్‌కర్నూల్//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** తెలంగాణ కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని మోసం చేసిందని, ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18,000 వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, అవి వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలనే పిలుపుతో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ముద్దునూరు మెడికల్ ఆఫీసర్ వాణి గారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పొదిల రామయ్య మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు అన్ని రకాల ప్రయోజనాలు కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని, రెండు ప్రభుత్వాల విధానాల్లో కార్మికులకు మేలు చేసే మార్పు కనిపించడంలేదని ఆయన అన్నారు. గతంలో ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్న సమయంలో శిబిరాలకు వచ్చి హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పారని ఆరోపించారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఫిక్స్ వేతనం, గ్రాట్యుటీతో పాటు 180 రోజుల ప్రసూతి సెలవులు అమలు చేస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు పెట్టుబడిదారులకు తాకట్టు పడుతున్నాయని ఆయన అన్నారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 నుంచి 24 గంటలకు పెంచేలా చట్టాలు మారుతున్నాయంటే ఇది కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానమేనని విమర్శించారు. ఒకరోజు కనీస వేతనాన్ని రూ.178గా నిర్ణయించడం ద్వారా కార్మిక చట్టాల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతోందని, ఒక కుటుంబం జీవించడానికి కనీసం రూ.26,000 వేతనం అవసరమని కనీస వేతన చట్టాలు చెబుతున్నాయని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని స్పష్టంగా చెప్పినా, న్యాయవ్యవస్థ తీర్పులను కూడా తృణీకరించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఫిక్స్ వేతనం వెంటనే చెల్లించాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సువర్ణ, మంజుల, చంద్రకళ, లక్ష్మి, నాగలక్ష్మి, శివమ్మ, శ్రీశైలమ్మ, జ్యోతి, నిర్మల, కృష్ణవేణి, కమరున్నిసా, సరిత, భాగ్యమ్మ, శివరాణి, శారద, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ గుండాయుజం..

### ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకే దమనకాండ...

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చరమగీతం ఖాయం...

### పోలీస్ స్టేషన్లకు పిలిపించి నామినేషన్ల విత్‌డ్రాలు...!

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




గోదావరిఖని//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** రామగుండం నియోజకవర్గంలో జాఫర్ జామానాను మించిన గుండాయుజం కొనసాగుతోందని, ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్లు విత్‌డ్రా చేయిస్తున్నారని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఎన్నికల్లో ఎదురుదెబ్బ తప్పదనే భయంతో కాంగ్రెస్ పార్టీ, పోలీసులను తమ సేవకులుగా మార్చుకుని బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను పోలీస్ స్టేషన్‌లకు పిలిపించి భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. కేసులు పెడతామని, ఇబ్బందులు పెడతామని బెదిరిస్తూ నామినేషన్లు విత్‌డ్రా చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికల స్వేచ్ఛను హరించే చర్యలుగా అభివర్ణించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఇదే తరహా దమనకాండ కొనసాగిందని, బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక భయపెట్టి గెలిచామని ఎమ్మెల్యే సంబరపడటం దుర్మార్గ రాజకీయాలకు నిదర్శనమన్నారు. రామగుండంలో ఎగిరేది గులాబీ జెండానేనని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో కోరుకంటి చందర్ అంటే ఏమిటో చూపిస్తానని హెచ్చరించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన అంతా నియంతృత్వ దిశగా సాగుతోందని, ప్రజలపై దౌర్జన్యాలు, బెదిరింపులు పెరిగాయని అన్నారు. పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం సిగ్గుచేటని, ఎమ్మెల్యే మాటలకు తోకాడుతూ పోలీసులు పని చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ అని మండిపడ్డారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు జరుగుతున్న ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పి బీ.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచే దమ్ము, ధైర్యం లేని వారు బెదిరింపులకు పాల్పడతారని, బీ.ఆర్.ఎస్ ఈ దమనకాండకు భయపడబోదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, చల్లా రవీందర్ రెడ్డి, దుర్గా రావు, చెలకలపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్, బుర్ర శంకర్ గౌడ్, బుర్రి వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి హామీలతో ఓటర్లను ఆకట్టుకుంటున్న బీజేపీ అభ్యర్థి...

### గెలుపు దిశగా బీజేపీ ముందంజలో ఉందని నేతల ధీమా...

### 52వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి రాజేష్ శర్మ విస్తృత ప్రచారం....






గోదావరిఖని//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులతో ప్రచారాన్ని ముమ్మరం చేయగా, 52వ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ తరఫున వ్యాపారవేత్త రాజేష్ శర్మ ఎన్నికల బరిలో నిలిచి ప్రజల్లో చురుకుగా కలిసిపోతున్నారు. ఈ క్రమంలో డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించిన ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ స్థానికుల



సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని కాలనీలు, వీధులు, వ్యాపార ప్రాంతాల్లో పర్యటించిన రాజేష్ శర్మ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వ్యాపారవేత్తగా తనకు ఉన్న అనుభవం డివిజన్ అభివృద్ధికి ఉపయోగపడుతుందని, ప్రజల నమ్మకాన్ని వృథా చేయనని హామీ ఇచ్చారు. పారదర్శక పాలనతో పాటు అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. డివిజన్‌లో మౌలిక వసతుల కొరత, రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు వంటి అనేక అంశాలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని పేర్కొన్న రాజేష్ శర్మ, ఎన్నికైన వెంటనే ఈ సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా నాణ్యమైన రహదారుల నిర్మాణం, సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర తాగునీటి సరఫరా కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేస్తానని చెప్పారు. ప్రజలతో ముఖాముఖి సంభాషణల్లో వారి అవసరాలు, అభిప్రాయాలను నోట్ చేసుకుంటూ ముందుకు సాగుతున్న రాజేష్ శర్మ ప్రచారానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభిస్తోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి, నిజాయితీ, సేవాభావం అనే అంశాలతో ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, 52వ డివిజన్‌లో బీజేపీ విజయం దిశగా అడుగులు వేస్తోందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 52వ డివిజన్‌లో సాగుతున్న ఈ ప్రచారం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ప్రజల సమస్యలపై స్పష్టమైన హామీలతో ముందుకు వస్తున్న రాజేష్ శర్మ ప్రచారం ఎన్నికల ఫలితాలపై కీలక ప్రభావం చూపుతుందనే చర్చ స్థానికంగా కొనసాగుతోంది.

## రాజకీయ జోక్యంతో సింగరేణి కార్మిక హక్కులకు ముప్పు...

### నాలుగు లేబర్ కోడ్ల రద్దుకు ఈ నెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె...

### సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల పిలుపు...



గోదావరిఖని//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికుల మనుగడ హక్కులు తీవ్రమైన ప్రమాదంలో పడ్డాయని కార్మిక సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలో పెరుగుతున్న రాజకీయ జోక్యమే ఇందుకు ప్రధాన కారణమని వారు విమర్శించారు. కార్మికుల రక్షణకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు ప్రకటించారు. సింగరేణిలో జరుగుతున్న పరిణామాలు కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని, కార్మిక చట్టాల పేరుతో హక్కులను కాలరాస్తున్నారని నేతలు ఆరోపించారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, పని గంటలు, భద్రతా ప్రమాణాలు వంటి కీలక అంశాలపై లేబర్ కోడ్లు కార్మికులకు నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ కోడ్ల అమలుతో కాంట్రాక్ట్, మనుగడ కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ వంటి అన్ని ప్రధాన కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర స్థాయి నాయకులు సీతారామయ్య, మద్ది ఎల్లా గౌడ్, ధర్మపురి సదానందం, రాజారెడ్డి, తుమ్మల, మంద నరసింహారావు, మాదాసి రామమూర్తి, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, నూనె కొమురయ్య, వైవీ రావు, రవీందర్ జిగురు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ, కార్మికుల ఐక్యతే ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు సరైన సమాధానమని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు, ఉద్యోగి ఈ సార్వత్రిక సమ్మెలో భాగస్వామిగా నిలవాలని పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కార్మిక హక్కుల పరిరక్షణకు బలమైన సంకేతం పంపాలని వారు పేర్కొన్నారు.

## చేర్యాల మున్సిపల్ ఎన్నికలు: 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి లీల..

### సంజీవులుకు మద్దతుగా ప్రచారం...





కొమురవెల్లి//**ఫిబ్రవరి 03 ఆకాంక్ష :** చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఓటర్లను కోరారు. 10వ వార్డు పరిధిలో గడపగడపకు తిరుగుతూ ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా అర్థం చేసుకొని, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించే బాధ్యతాయుత నాయకత్వం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి అవసరాలను తెలుసుకునే నాయకత్వమే కాంగ్రెస్ పార్టీ బలమని ఆయన అన్నారు. 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తే, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, అంతర్గత రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని మహదేవుని శ్రీనివాస్ చెప్పారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. 10వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన చేతి గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులు గారిని గెలిపించి అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, సార్ల లింగం ముదిరాజ్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, ఏర్పుల రాజు, ఉప్పల వంశీ కృష్ణ, ఈగ కనకరాజు, రుద్రారం దుర్గయ్య, చింతల రమేష్‌తో పాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన దూడపాక అక్షర...

మంథనిరూరల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్లో పెద్దపల్లి జిల్లా, మంథని మండలం, ఆరెంద హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న దూడపాక అక్షర జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ప్రతిభను చాటింది. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన అక్షరను ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆరెంద హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహా రావు అక్షరను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అక్షరను సిద్ధం చేస్తున్నామని సోషల్ టీచర్ బెజ్జల శ్రీలత తెలిపారు. అలాగే ప్రథమ స్థానం సాధించిన అక్షరను ఉపాధ్యాయులు సువార్త, మమత, గియాశుద్దీన్, పద్మజ, శ్రీవాణి, శ్రీలత, సహేందర్, అమన్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అక్షర రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ఫలితం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు హెల్ప్‌డెస్క్ సేవలు వినియోగించుకోవాలి...

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్...




నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ సేవలను జిల్లాలోని గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ సూచించారు.మంగళవారం ఆయన ఆసుపత్రిలోని హెల్ప్‌డెస్క్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, అందుతున్న సేవలపై సిబ్బందికి మార్గదర్శనం చేశారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు, మహిళలకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ఆయన తెలిపారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న రికార్డులను ప్రత్యేకంగా పరిశీలించిన డాక్టర్ రవికుమార్, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. హైరిస్క్ గర్భవతులను ముందుగానే గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో వైద్య పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు క్రమం తప్పకుండా గర్భిణీ చెకప్స్ నిర్వహించి, ప్రసవాల సమయంలో తప్పనిసరిగా స్త్రీ వైద్య నిపుణుల ద్వారా చికిత్సలు అందించాలని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు ఉచిత రవాణా కోసం 102, 108 ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని, ఈ సేవలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిదేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి శ్రీనివాసులు, పి. నరసింహ, హెల్ప్‌డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, పి. పద్మ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనగ్రామీణ పీహెచ్‌సీల్లో మెరుగైన రక్త పరీక్షలు నిర్వహించాలి...

### నూతన ల్యాబ్ టెక్నీషియన్లకు ఘన సన్మానం..



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గిరిజన, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమితులై విధుల్లో చేరిన 15 మంది నూతన ల్యాబ్ టెక్నీషియన్లకు ఆయన శాలువలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు సూచించే మూత్ర, రక్త పరీక్షలను నాణ్యతతో, సమయానికి నిర్వహించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల నిర్ధారణకు ల్యాబ్ సేవలు కీలక పాత్ర పోషిస్తాయని, తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్‌కు అవసరమైన రక్త నమూనాలను సక్రమంగా పంపించి ఖచ్చితమైన నివేదికలు అందేలా ల్యాబ్ టెక్నీషియన్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలా చేస్తే రోగులకు సకాలంలో సరైన చికిత్స అందించవచ్చని తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు ల్యాబ్ సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సేవాభావంతో పనిచేస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ సంఘ అధ్యక్షులు పి. కల్యాణ్ కృష్ణ రావు, ల్యాబ్ టెక్నీషియన్లు చంద్రశేఖర్, ఆంజనేయులు, నారాయణ, శశికుమార్, శ్రీధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం...



జడ్చర్ల//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రేమ్ రంగ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన 22వ మెగా రక్తదాన శిబిరం ప్రజల విశేష స్పందనతో విజయవంతమైంది.ఈ రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు, ఎస్‌వీఎస్ హాస్పిటల్ సిబ్బంది, మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రి, షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి, పాలమూరు బ్లడ్ బ్యాంక్ వైద్యులు పాల్గొని రక్త సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఉదయం నుంచే పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేశారు. మొత్తంగా 1296 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతకు నిదర్శనంగా నిలిచారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వైద్యులు పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులకు జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేరు పేరున అభినందనలు తెలియజేశారు. అలాగే కార్యక్రమాన్ని సమగ్రంగా ప్రజలకు చేరవేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు డా. కొడుగల్ యాదయ్య, పిట్టల మురళి, రఘుపతిరెడ్డి, ప్రణిల్ చందర్, శంకర్ నాయక్, ఇంతియాజ్ ఖాన్, శ్రీకాంత్, రాంమోహన్, దేవా దానిష్, పర్వత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కరాటే శ్రీను, మహిమూద్ తదితరులు విశేషంగా కృషి చేశారు. మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి జన్మదినాన్ని సేవా భావంతో నిర్వహించడం పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు.

## ఆశా వర్కర్ల హక్కుల కోసం ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక మోసం చేస్తున్నారని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను కాలరాస్తున్నందున వెంటనే రద్దు చేయాలని, ఫిక్స్‌డ్ వేతనం 18,000 వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరగనున్న ఈ సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన వ్యక్తం చేయనున్నారు. కార్యక్రమంలో సువర్ణ మంజుల, చంద్రకళ, లక్ష్మి, నాగలక్ష్మి, శివమ్మ, శ్రీశైలమ్మ, జ్యోతి, నిర్మల, కృష్ణవేణి, కమరున్నిసా, సరిత, భాగ్యమ్మ, శివరాణి, శారద, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి...



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ఆయా మున్సిపాలిటీలకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది కేటాయింపు పూర్తయిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 49 పోలింగ్ కేంద్రాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 44 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి అదనంగా 20 శాతం ఎన్నికల సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు.మొత్తం 131 పోలింగ్ కేంద్రాలకు గాను 159 మంది ప్రిసైడింగ్ అధికారులు, 159 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 474 మంది ఇతర పోలింగ్ అధికారులు (ఓపిఓలు)ను ఆయా మున్సిపాలిటీలకు కేటాయించినట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు.ఈ నెల 11న జరగనున్న పోలింగ్ సందర్భంగా అన్ని 131 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు, పోలింగ్ రోజున వెబ్‌కాస్టింగ్ ద్వారా రికార్డింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేకంగా అలంకరించి ఒక మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఈవో రమేష్ కుమార్, సీతారాం నాయక్, సింహతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందిస్తే క్యాన్సర్‌ను నివారించవచ్చు...

### క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రాజ్ కుమార్....

క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రాజ్ కుమార్...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తే పూర్తిగా నివారించే అవకాశముందని క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో క్యాన్సర్ బారిన పడినవారిలో మరణాల సంఖ్య అధికంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.క్యాన్సర్ లక్షణాలు మొదటిసారిగా కనిపించినప్పుడే వైద్యులను సంప్రదించకుండా ఆలస్యం చేయడం వల్లే వ్యాధి ముదిరిన దశకు చేరుకుంటోందని డాక్టర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. వ్యాధి తీవ్రమైన తర్వాత చికిత్స ప్రారంభించడంతో చాలామంది రోగులు ఆశించిన స్థాయిలో కోలుకోలేక పోతున్నారని ఆయన అన్నారు. ఈ పరిస్థితి దేశంలో క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణంగా మారుతోందని స్పష్టం చేశారు.వ్యాధిని ముందస్తు దశలో గుర్తించేందుకు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ముఖ్యంగా కుటుంబ చరిత్ర ఉన్నవారు, పొగ తాగడం, మద్యపానం వంటి అలవాట్లు ఉన్నవారు తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. సరైన సమయంలో సరైన చికిత్స అందితే క్యాన్సర్‌ను పూర్తిగా నియంత్రించవచ్చని, రోగులు సాధారణ జీవితానికి తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ముందస్తు గుర్తింపు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని డాక్టర్ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. భయం కాకుండా జాగ్రత్త, నిర్లక్ష్యం కాకుండా అవగాహన ఉంటేనే క్యాన్సర్‌ను జయించగలమని ఆయన స్పష్టం చేశారు.

# గుర్తుల కేటాయింపులో తప్పిదాలకు తావివ్వొద్దు....

### నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్...



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి స్థాయి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, జాతీయ-రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులను అభ్యర్థుల పేర్లలోని తెలుగు అక్షరమాల క్రమానుసారంగా కేటాయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా దాఖలైన నామినేషన్ల ఆధారంగా రూపొందించిన అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అభ్యర్థుల పేర్ల ఆధారంగా తెలుగు అక్షరమాల క్రమంలో రూపొందించిన జాబితాలను కలెక్టర్ పరిశీలించి, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు జరగాలని స్పష్టం చేశారు.నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియలోనూ అత్యంత జాగ్రత్తలు పాటించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు స్వయంగా హాజరై ఉపసంహరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతినిధి లేదా ఏజెంట్ ద్వారా పత్రాలు అందజేసిన సందర్భంలో సంబంధిత అభ్యర్థికి ఫోన్ ద్వారా నిర్ధారణ చేసుకోవడంతో పాటు పత్రాలపై ఉన్న సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జాతీయ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల అధికారిక బీ-ఫారమ్‌లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆయా పార్టీలు ముందుగా సమర్పించిన ఫారం-ఏ ఆధారంగానే బీ-ఫారమ్‌లు దాఖలయ్యాయా లేదా అన్న విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంటుందని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికల విధులను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసిల్దార్ తబితా రాణి, వివిధ వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల భగ్గుమంటూ నిరసన...



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : జాతీయ జనగణనలో ఓబీసీ (బీసీ) కుల గణన కోసం ప్రత్యేక కాలమ్ చేర్చకపోవడంపై బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ జనగణన గెజిట్ పత్రాలను చించి తగలబెట్టి కేంద్ర ప్రభుత్వ తీరుపై ఘాటుగా స్పందించారు.బీసీ జేఏసీ నాయకులు దన్నోజు అరవింద్ చారి, డాక్టర్ కాళ్ల నిరంజన్ స్థానిక బీసీ నాయకులతో కలిసి మాట్లాడుతూ, 1931లో జరిగిన కులగణన తర్వాత మళ్లీ దేశంలో కుల గణన చేపడతామని గతేడాది ఏప్రిల్ 30న ఢిల్లీలో ప్రధాని అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీసీల కుల గణనను జనగణనతో పాటు నిర్వహిస్తామని స్పష్టంగా చెప్పినప్పటికీ, తాజాగా విడుదల చేసిన గెజిట్‌లో ఆ హామీ అమలు కాకపోవడం దురదృష్టకరమని అన్నారు.జనవరి 22న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గెజిట్ విడుదల చేసిందని, అందులో 12వ ప్రశ్నలో 'ఎస్సీనా, ఎస్టీనా లేదా ఓబీసీనా' అని ప్రశ్నిస్తే ఏమి నష్టం ఉంటుందని వారు ప్రశ్నించారు. ఓబీసీ కాలమ్‌ను ప్రత్యేకంగా చేర్చకపోవడం ద్వారా దేశంలో ఉన్న సుమారు 70 కోట్ల మంది ఓబీసీల అస్తిత్వాన్ని కాదనడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ అనే పదమే గెజిట్‌లో లేకపోవడాన్ని నిరసిస్తూ, గెజిట్ పత్రాలను చించి కాల్చడం ద్వారా తమ నిరసనను తెలియజేశామని తెలిపారు. కులగణనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ ఓట్లతో గెలిచిన దేశంలోని ఓబీసీ ఎంపీలు, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 27 మంది ఓబీసీ మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ ఎంపీలు, మంత్రులు స్పందించి గెజిట్‌లో బీసీ కాలమ్‌ను పొందుపరిచేలా చర్యలు జరపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణను రూపొందించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు కుంభం మల్లేష్ గౌడ్, సత్యశీల సాగర్, రవీందర్ గౌడ్, శివశంకర్ యాదవ్, కాశన్న యాదవ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, నాయకులు శ్రీనివాస్, ఆవుల శ్రీను, సదుర్ల తిరుపతయ్య, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు...




మిడ్జిల్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమానికి చిరునామాగా నిలిచిన ప్రముఖ నేత, మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పాలమూరు ముద్దుబిడ్డగా గుర్తింపు పొందిన డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా నాయకులు టపాకాయలు పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ లక్ష్మారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలను, రాష్ట్ర అభివృద్ధికి ఆయన అందించిన కృషిని నాయకులు గుర్తు చేసుకున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని కొనసాగించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఎం. బాల్‌రెడ్డి, పీఏసీ చైర్మన్ కూచూర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జడ్పిటిసి బాలు, శశిరేఖ, గంజి శేఖర్, గంజి కృష్ణ ఆచారి, శ్రీనివాస్ గౌడ్, బంగారు సుకుమార్, శ్రీనివాసులు, రాఘవేందర్,రామకృష్ణతో



పాటు ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డాక్టర్ లక్ష్మారెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. మిడ్జిల్ మండలంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## డీలర్లకు సమయానుకూల సరుకుల పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ...



నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి డీఎం రాజేందర్ ఆదే, మంగళవారం బిజినేపల్లి మండల కేంద్రంలోని పౌరఫరాల బియ్యం గోదాం లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా డీఎం రాజేందర్ ఆదే, రేషన్ దుకాణాలకు సరఫరా చేయబడే ఫోర్టిఫైడ్ బియ్యం మాత్రమే సరఫరా చేయాలని కఠినంగా సూచించారు. మిల్లర్ల నుంచి గోదాం కు అందిన బియ్యం తూకాలు నిశ్చయంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, ప్రతి డీలర్ కు సరుకులు వంద శాతం తూకంతో సమయానికి అందించాలన్నారు.అలాగే గోదాం లో నమోదైన బియ్యం వివరాలు, రేషన్ షాపులకు పంపిణీ చేసిన రికార్డులు సరిచూసి, ప్రతినెల రీకన్సిలేషన్ తప్పకుండా నిర్వహించాల్సిందని అధికారులు సూచించారు.ఈ క్రమంలో, గోదాం ఇన్చార్జీ మురళిని సరుకుల సమయానికి సరఫరా చేసేలా ఆదేశిస్తూ, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు.డీఎం రాజేందర్ ఆదే మాట్లాడుతూ, “సకాలంలో, పూర్తి తూకంతో, ఏ లోపం లేకుండా సరుకులు రేషన్ షాపులకు చేరేలా చూడాలి. ఇది పౌరుల ఆకలిని తీర్చడంలో కీలకంగా ఉంటుంది“ అన్నారు. ఈ తనిఖీ ద్వారా పౌర సరఫరాల శాఖ సమర్థవంతమైన పద్ధతిలో డీలర్లకు సరుకులు అందించేలా కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో బ్యాంక్ ఉద్యోగి మృతి...



ఓదెల//ఫిబ్రవరి 03 ఆకాంక్ష : ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన సాతురి సందీప్ (31), పెద్దపల్లిలోని ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఉద్యోగి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.తన ద్విచక్ర వాహనంతో రాత్రి ఇంటికి వస్తుండగా, కొలనూరు శివారులో మూలసాల ఉప్పరపల్లి సర్కిల్ రోడ్డుకు దగ్గరగా కిందకు లేవడి పడిపోవడంతో తీవ్ర గాయాల కారణంగా మృతి అయ్యాడు.పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com